


డెడ్ స్టోరేజీలో శ్రీనివాసపురం ప్రాజెక్టు

నేడు డైట్‌లో జిల్లా స్థాయి పోటీలు

రాయచోటిటౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): క్లస్టర్ కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన పెయింటింగ్, వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ అజయ్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 9వ తేదీ రాయచోటి డైట్ విద్యా కేంద్రంలో ఉదయం 9 గంటలకు పెయింటింగ్ పోటీలు, మాదక ద్రవ్య దుర్వినియోగం, పొగాకు నివారణ, లింగ సమానత్వం, గౌరవంపై వ్యాసరచన పోటీలు ఉంటాయని తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలోని 51 మండలాల్లో గల క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ క్లస్టర్ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను సర్టిఫై చేస్తూ నిర్ణీత సమయానికి పోటీలకు పంపాలని ఆయన సూచించారు.

బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విచారణ


రికార్డులను తనిఖీ చేస్తున్న కమిటీ సభ్యులు

మదనపల్లె టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మదనపల్లెలోని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడేళ్లుగా ఖర్చుపెట్టిన నగదు విషయమై ఉన్నత విద్యాశాఖ ఆర్‌జేడీ కార్యాలయ ఉద్యోగులు విచారణ చేపట్టారు. మంగళవారం స్థానిక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నలుగురు బృందంతో కూడిన కమిటీ సభ్యులు పలు రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బృందానికి లీడ్ చేస్తున్న ఆర్‌జేడీ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున మాట్లాడుతూ బీటీ కళాశాలను మూడేళ్ల క్రితం ప్రభుత్వ పరం చేశారని, అప్పటి నుంచి ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాళ్ల పాలనలో విద్యార్థుల నుంచి వసూలు చేసిన ఫీజుల వివరాలు సేకరిస్తున్నామన్నారు. ఎస్వీ యూనివర్సిటీ నిర్ణయించిన ఫీజులే వసూలు చేశారా, ఇతర రకాల ఫీజులు వసూలు చేశారా అనే విషయమై ఆరా తీస్తున్నామన్నారు. వసూలు చేసిన ఫీజులు ఏ బ్యాంకులో డిపాజిట్ చేశారు, ఏయే అంశాలకు ఖర్చు పెట్టారు, వాటికి సంబంధించిన బిల్లులు, ఓచర్ల గురించి పరిశీలిస్తున్నామన్నారు. వీటన్నింటిపై మూడు రోజుల పాటు విచారణ చేసి నివేదికలను ఆర్‌జేడీ కార్యాలయానికి పంపుతామన్నారు. కార్యక్రమంలో విచారణ కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసులు, మహేశ్వర్ పాల్గొన్నారు.

తాటిగుంటపల్లి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

వీరబల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తాటిగుంటపల్లి పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని ఆ గ్రామ సర్పంచ్ గోపినాథరెడ్డికి జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ చెక్ పవర్ రద్దు చేశారు. పనులు చేయకుండానే నిధులు స్వాహా చేయడంపై అక్కడి గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఇటీవల డీపీవో మస్తాన్‌వలి విచారణలో పలు అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. సీసీ రోడ్డు వేయకుండానే నిధులు స్వాహా చేయడం, బ్లీచింగ్ పౌడర్, సున్నం కొనుగోలు, విద్యుత్ దీపాలు, పారిశుధ్య నిర్వహణ, కార్యాలయ ఫర్నీచర్ కొనుగోలు వంటి వాటిలో పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారు. లక్షల స్థాయిలో పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసినట్లు బయటపడ్డాయి. దీంతో సర్పంచ్ చెక్‌పవర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎవరూ అధైర్యపడొద్దు

● ప్రజాదర్బార్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్


పులివెందుల క్యాంప్ కార్యాలయం వద్ద వైఎస్ జగన్

పులివెందుల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని మళ్లీ మంచిరోజులు వస్తాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం పులివెందులకు చేరుకున్న జగన్ మంగళవారం ఉదయం 7.45 గంటల ప్రాంతంలో ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌కు వెళ్లారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా అక్కడ నివాళులు అర్పించారు. అనంతరం 11 గంటల ప్రాంతంలో పులివెందులలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. ఆయన రాక కోసం అభిమానులు, కార్యకర్తలు, నాయకులు క్యాంప్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఎదురు చూస్తున్నారు. వీరందరూ జగన్‌ను కలిసేందుకు పోటీపడటంతో తోపులాట జరిగి క్యాంప్ కార్యాలయానికి ఉన్న ఒక కిటికీ అద్దం పగిలిపోయింది. ఈ సందర్భంగా పలువురు జగన్‌ను కలిసి వారి వ్యక్తిగత సమస్యలను విన్నవించారు. జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చెప్పినవేమీ చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. మళ్లీ మంచిరోజులు వస్తాయని, అందరికీ తగిన న్యాయం చేస్తామన్నారు. మధ్యాహ్నం 2.45 గంటల ప్రాంతంలో హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకు వెళ్లారు. కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సతీశ్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనుచూపు మేర బీళ్లే..!

● సాగుకు నోచుకోని వ్యవసాయ భూములు
● గణనీయంగా తగ్గిన పంటల సాగు
● చుక్కనీరు లేక వెల వెల బోతున్న చెరువులు
● నైరుతి రుతుపవనాల జాడే లేదు


పంటలకు నోచుకోని వ్యవసాయ భూములు


చుక్కనీరు లేక బోసిపోయిన మెరగల చెరువు

ఒకప్పుడు పంట పొలాలతో కళకళలాడే భూములు నేడు వర్షాలు లేక కనుచూపు మేరా బీళ్లుగా మారిపోయాయి. నైరుతి రుతుపవనాలపై రైతులు పెట్టుకున్న ఆశలు ఆవిరవుతున్నాయి. మేఘాలు దోబూచులాడుతూ రైతులను ఊరిస్తున్నాయే తప్ప వర్షం చుక్క మాత్రం నేలరాలడం లేదు. రాయచోటి నియోజకవర్గంలో ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతంలో వరి, వేరుశనగతో పాటు పొద్దుతిరుగుడు, టమోటా, వంకాయ, బెండ, మిరప, అలసంద వంటి పంటలను సాగు చేసేవారు. అయితే ఈ ఏడాది ఇప్పటివరకు వర్షం జాడ లేకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది.

గాలివీడు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందే రావడం.. మే నెలలో ఒక మోస్తరుగా వర్షాలు కురిసినప్పటికీ జూన్, జూలైలో ఇప్పటివరకు వర్షం జాడే లేకపోవడంతో వ్యవసాయ భూములన్నీ ఎటు చూసినా బీళ్లుగానే దర్శనమిస్తున్నాయి. ఈ ప్రాంతంలో వేరుశనగ పంటను మే నెలాఖరు నుంచి జూన్, జూలై మధ్య వరకు సాగు చేస్తారు. అప్పుడు వేసిన పంట మాత్రమే దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. వర్షం వస్తుందన్న ఆశతో పొలాలు దక్కులు చేసుకుని విత్తనాలు సిద్ధం చేసుకున్నారు. అయితే ఇప్పటివరకు పదును వర్షం కూడా కురవకపోవడంతో వేరుశనగ సాగుకు అదును దాటిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎడారిగా మారిన భూములు

నైరుతి రుతుపవనాలు జాడే లేకపోవడంతో నియోజకవర్గం వ్యాప్తంగా వ్యవసాయ భూములు ఎడారిని తలపిస్తున్నాయి. గాలివీడులో 30 వేల ఎకరాలు, చిన్నమండెంలో 18 వేలు, సంబేపల్లెలో 20 వేలు, రామాపురంలో 19 వేలు, లక్కిరెడ్డిపల్లెలో 19 వేలు, రాయచోటి రూరల్‌లో 21 వేల ఎకరాలు సాగు భూమి కలదు. ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో కూడా నీరు రాకపోవడంతో ఎక్కువ శాతం భూములన్నీ బీళ్లగా ఉన్నాయి. అరకొరగా నీరు వచ్చే బోరుబావుల కింద వేరుశనగ, వంకాయ, టమోటా వంటి పంటలను సాగు చేయగా చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల కింద ఒక ఎకరా కూడా సాగుకు నోచుకోలేదు.

బోసిపోయిన చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు

గాలివీడులో వెలిగల్లు, కుషావతి, లక్కిరెడ్డిపల్లెలో చిన్నపోతుల, రామాపురంలో గంగనేరు, చిన్నమండెంలో శ్రీనివాసపురం రిజర్వాయర్, సంబేపల్లెలో ఝరికోన ప్రాజెక్టులు కలవు. ఇందులో గాలివీడులోని వెలిగల్లు ప్రాజెక్టులో ప్రస్తుతం 2.75 టీఎంసీల నీరు ఉంది. మిగిలిన ప్రాజెక్టులు, చెరువుల్లో చుక్కనీరు లేక బోసిపోతున్నాయి. శ్రీనివాసపురం రిజర్వాయర్ కింద 10 వేల ఎకరాలు, ఝరికోన ప్రాజెక్టు కింద 5 వేల ఎకరాలు, చిన్నపోతుల ప్రాజెక్టు కింద 500 ఎకరాలు, గంగనేరు ప్రాజెక్టు కింద 500 ఎకరాలు సాగు భూములు ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల కింద ఉన్న భూములన్నీ ప్రస్తుతం బీడు భూములుగా దర్శనమిస్తున్నాయి. గత ఏడాది కూడా ఆశించిన మేరకు వర్షాలు పడకపోవడంతో ఈ ప్రాజెక్టుల్లోకి నీరు రాలేదు. వెలిగల్లు ప్రాజెక్టులో కొద్దిగా నీరు ఉన్నప్పటికీ కాలువలకు నీటిని విడుదల చేయలేని పరిస్థితి నెలకొంది. కాలువలకు నీరు వదిలితే రాబోయే కాలంలో రాయచోటి, గాలివీడు తదితర పట్టణాలకు తాగునీటికి ఇబ్బందులు వస్తాయని అధికారులు తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కింద 24 వేల ఎకరాలు సాగు భూమి కలదు. అయితే కృష్ణా జలాలను హంద్రీ-నీవా కాలువ ద్వారా ఈ ప్రాజెక్టులకు నీటిని నింపితే దాదాపు 40 వేల ఎకరాలను సాగులోకి తీసుకురావచ్చని పలువురు రైతులు చెబుతున్నారు.

హంద్రీ-నీవా కాలువ ద్వారా నీరు ఇవ్వాలి



రాయచోటి నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈ ప్రాంతంలో వర్షాధారంపైన ఆధారపడి వ్యవసాయం చేస్తుంటాము. వర్షాలు పడకపోతే పంటలను సాగు చేయలేము. హంద్రీ-నీవా కాలువను పూర్తి చేసి కృష్ణా జలాలతో వెలిగల్లు, శ్రీనివాసపురం, ఝరికోన వంటి ప్రాజెక్టులకు నింపితే ఈ ప్రాంతం అంతా పంటలతో సస్యశ్యామలంగా ఉంటుంది.

- జనార్దన్, నూలివీడు

తగ్గిపోయిన పంటల సాగు



ఈ ఏడాది నైరుతి రుతుపవనాల వల్ల ఇంతవరకు సక్రమంగా వర్షాలు పడలేదు. బోరుబావుల కింద మాత్రమే పంటలను సాగు చేస్తున్నాము. మేము ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నాము. ఇంతవరకు వర్షాలు పడకపోవడంతో పంటల సాగు కూడా తగ్గిపోయింది. బోర్లలో కూడా నీరు అడుగంటిపోతోంది. ప్రతి ఏడాది 10 ఎకరాలకుపైన సాగు చేసేవాళ్లము. ఈ ఏడాది నీళ్ల లేక భూములన్నీ బీడుగా ఉన్నాయి.

- ఈశ్వర్‌రెడ్డి, సీసీపల్లె

వేరుశనగ దిగుబడి తగ్గిపోతుంది



సాధారణగా మే నెలాఖరు నుంచి జూన్, జూలై 15వ తేదీ వరకు వేరుశనగ విత్తనాలను భూమిలో వేస్తారు. దీంతో వేరుశనగ పంట దిగుబడి పెరుగుతుంది. కానీ ఇప్పటి వరకు వర్షం పడలేదు. ఇంక వర్షం పడిన వేరుశనగ సాగుకు పెద్దగా ఉపయోగం ఉండదు. జూన్ 15 తరువాత వేరుశనగ సాగు చేస్తే దిగుబడి పూర్తిగా తగ్గిపోయి రైతులకు నష్టం వస్తుంది.

- ఇల్లూరి రామిరెడ్డి, పూలుకుంట రెడ్డివారిపల్లె

పోలీసులకు వైద్య పరీక్షలు

● ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు


రాయచోటిలో పోలీసు సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. మంగళవారం జిల్లాలోని పోలీసు సిబ్బందికి ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరం ప్రారంభించామని, ఇందులో 15 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. నిరంతరం విధులు నిర్వర్తించే పోలీసులకు ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనవని, వైద్య పరీక్షల ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చన్నారు. ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుందన్నారు. పోలీసు అధికారులతో పాటు సివిల్, ఏఆర్ పోలీసులు, పోలీసు కార్యాలయ సిబ్బంది, హోంగార్డులు ప్రతి ఒక్కరూ మెడికల్ చెకప్ చేయించుకోవాలని ఆదేశించారు. జిల్లాలో రాయచోటిలోని కృష్ణ హాస్పిటల్, వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మదనపల్లెలోని సురక్ష హాస్పిటల్, మీనాక్షి ఎమర్జెన్సీ హాస్పిటల్, రాజంపేటలోని వజ్రం కల్యాణ మండపంలో హైదరాబాదుకు చెందిన డాక్టర్ రెమిడీస్ ల్యాబ్ హాస్పిటల్ వారు పోలీసులకు మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

తప్పులు లేని జాబితా రూపొందించాలి

● బీఎల్‌వోలకు శిక్షణలో డీటీ రాఘవేంద్ర


బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్న ఎపిక్ డీటీ రాఘవేంద్ర

మదనపల్లె టౌన్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): బూత్ లెవెల్ అధికారులు ఇంటింటా సర్వే చేసి తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించాలని ఎపిక్ డీటీ రాఘవేంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో ఈఆర్వో మేఘస్వరూప్ ఆధ్వర్యంలో బీఎల్‌వోలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్, ఎపిక్ డీటీ రాఘవేంద్ర మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గాలను అనుసరించి బీఎల్‌వోలు విధులు నిర్వహించాలన్నారు. బీఎల్‌వోలు వారికి కేటాయించిన బూత్‌స్థాయిలో ఇంటింటికి తిరిగి 18 ఏళ్ల నిండిన వారిని కొత్త ఓటర్లుగా చేర్పించాలన్నారు. అలాగే మృతి చెందిన ఓటరు పేరును ఆయా బీఎల్‌ఏల సహకారంతో ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు ఈఆర్‌వోకు ప్రతిపాదనలు పంపాలన్నారు. డబుల్ ఎంట్రీలు గుర్తించి వాటిని తొలగించాలన్నారు. ఈ విధులన్నీ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. తొలి రోజు మదనపల్లె నియోజకవర్గంలోని 260 మంది బీఎల్‌వోలలో 50 మందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్నారు.

సింగిల్‌విండోలకు త్రీమెన్ కమిటీల ఎంపిక
13 విండోల పాలకవర్గాల జాబితా విడుదల
6

మండల కేంద్రమా.. చెత్త కుప్పా?
సెక్రటరీలు, కార్మికులు ఉన్నారా లేదా?
సిబ్బందిపై డీపీవో రాధమ్మ ఆగ్రహం

'సూర్యఘర్'కు బ్యాంకులు సహకరించాలి : కలెక్టర్
6
జీవో 36 అమలు చేయాలని అర్ధనగ్న ప్రదర్శన

మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించండి

● ఉపాధి శ్రామికులకు 100 పనిదినాలు కల్పించండి
● కలెక్టర్ చామకూరి శ్రీధర్


వీరబల్లిలో మొక్కలు నాటుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

వీరబల్లి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని విస్తృతంగా చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీరబల్లి మండలం వంగిమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలను నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ పథకం కింద రైతు చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో కలెక్టర్ నిమ్మ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకాన్ని చేపట్టడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద రైతుల పొలాల గట్లతో పాటు ఖాళీగా ఉండే ప్రదేశాల్లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఉపాధి శ్రామికులకు వంద రోజుల పని దినాలు కల్పించాలని డ్వామా అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 5 వేల ఎకరాల్లో మొక్కలు నాటాలన్న లక్ష్యంలో భాగంగా మంగళవారం 1500 ఎకరాల్లో ఉపాధి శ్రామికులచే మొక్కలు నాటించామని తెలిపారు. ఈ పథకం ద్వారా మామిడి, జీడీ మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, కొబ్బరి, సపోటా, చింత, నేరేడు, అంజీరా, అవకాడో, గులాబీ, మల్లె తదితర మొత్తం 20 రకాల పూలు, పండ్ల మొక్కలను ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతుల పొలాల్లో నాటేందుకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహం ఇస్తోందని, ఈ అవకాశాన్ని ఉపాధి శ్రామికులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ, ఏపీడీ, తహసీల్దార్, ఎంపీఈవో, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై సౌమ్యనాథుడు

● వైభవంగా బ్రహ్మోత్సవాలు

నందలూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి హనుమంత వాహనంపై సౌమ్యనాథస్వామి ఆశీనులై శ్రీరామ చంద్రుడి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవం నందలూరు పేటగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీదుగా బస్టాండు కూడలి వరకు కొనసాగింది. ఉదయం ఉత్సవ మూర్తులకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకిలో శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథస్వామి మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ హనుమంతప్ప, ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్, విజిలెన్స్ అధికారి శేషాచలం, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు : బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం శేషవాహనం గ్రామోత్సవం, తిరుమంజనం, రాత్రి గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.


హనుమంత వాహనంపై మాడవీధుల్లో ఊరేగుతున్న సౌమ్యనాథుడు


ఆలయం వద్ద మహిళల కోలాటం

సింగిల్‌విండోలకు త్రీమెన్ కమిటీల ఎంపిక

● జిల్లాలో 41 సొసైటీలకు పేర్ల ప్రతిపాదన ● 13 విండోలకు ప్రభుత్వం ఆమోదం ● ఉత్తర్వుల జారీ..పోటీ ఉన్న వాటిపై పరిశీలన

మదనపల్లె, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (సింగిల్ విండో)కు త్రీమెన్ కమిటీ జాబితాను ఆ శాఖాధికారులు ప్రభుత్వానికి పంపారు. జిల్లాలోని 41 సొసైటీలకుగాను ఈ జాబితాలో 13 విండోలకు ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తూ మంగళవారం జీవో ఆర్టీ నంబర్ 543 జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంపుతున్న ఈ జాబితా నాలుగోది అయినా, ఇది అనధికార జాబితా. రెండో విడత పంపిన జాబితా పదవీ కాలం జూన్ 20కి పూర్తికాగా, తర్వాత పంపిన మూడో జాబితా 40 రోజుల గడువు ఈ నెలాఖరుకు పూర్తి కానుంది. ఇప్పటి వరకూ ఆరేళ్ల నాన్ అఫిషియల్, అఫిషియల్ పీఏసీలకు ఆరేళ్ల పూర్తి కానున్న నేపథ్యంలో మూడోసారి పంపిన జాబితా 40 రోజులకే పరిమితం అయింది. ఇక నాలుగోసారి పంపిన జాబితాపై ప్రభుత్వం ప్రత్యేక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వంలో మూడువిడతలుగా అంటే ఆరు నెలల చొప్పున రెండుసార్లు, 40 రోజుల గడువుతో మూడోసారి కమిటీని పొడిగిస్తూ వచ్చింది. తాజాగా పంపిన జాబితాను చూస్తే.. గత వైసీపీ ప్రభుత్వంలోని అయిదేళ్ల తరహాలోనే సహకార ఎన్నికలకు వెళ్లకుండా రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తోంది. అంటే అధికారిక పర్సన్ ఇన్‌చార్జి కాకుండా, ముగ్గురు సభ్యులతో కూడిన నాన్‌అఫిషియల్ కమిటీనే ఎంపిక చేసింది.


తంబళ్లపల్లెలోని సింగిల్‌విండో కార్యాలయం

అన్నమయ్య జిల్లాలో 30 మండలాలుండగా మదనపల్లె, రాజంపేట సహకార డివిజన్లలో 41 సింగిల్ విండోలు ఉన్నాయి. అప్పటి ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లో 2013 నవంబరులో సహకార సొసైటీలకు ఎన్నికలు జరగ్గా, పాలకవర్గాలు కొలువుతీరాయి. 2018 నవంబరు నాటికి ఆయా పాలకవర్గాల గడువు పూర్తి కాగా.. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటి స్థానంలో ఆరునెలల వ్యవధితో నాన్ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జి(పీఏసీ)ల పేరుతో రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పించింది. 2024 ఎన్నికల వరకూ నాన్ అఫిషియల్ పీఏసీ ఇన్‌చార్జీల పదవులు కొనసాగాయి. తర్వాత అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వైసీపీ హయాంలో నియమించిన త్రీమెన్ కమిటీలను తొలగించింది. రాజకీయాలకు అతీతంగా సహకారశాఖ ఉద్యోగిని అఫిషియల్ పీఏసీగా నియమించింది. ఇలా రెండు సార్లు ఏడాది పాటు వారు కొనసాగగా, మూడోసారి కూడా అదే కమిటీని కొనసాగించింది. అయితే యథాప్రకారం ఆరునెలల వ్యవధి కాకుండా 40 రోజులకే పరిమితం చేసింది. పాలకవర్గం లేకుండా నియమించే అఫిషియల్, నాన్ అఫిషియల్ కమిటీలను ఆరేళ్లకు మించి పొడిగించ కూడదని సహకార చట్టంలోని నిబంధనలు చెబుతున్నాయి. దీన్ని పరిగణలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఆ నిబంధనకు లోబడి 40 రోజులకే మూడో సారి కమిటీని పరిమితం చేసింది. అయితే ఈసారి నాన్‌అఫిషియల్ త్రీమెన్ కమిటీకి మొగ్గు చూపింది.

జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల నుంచి కూటమి ఎమ్మెల్యేలు, వైసీపీ అధికారంలో ఉన్న రాజంపేట, తంబళ్లపల్లెలో టీడీపీ ఇన్‌చార్జిల నుంచి ఆ శాఖ ఉన్నతాధికారులు జాబితా తెప్పించుకున్నారు. ఇలా రెండు నియోజకవర్గాల్లో ఆయా మండలాల వారీగా ఎంపిక చేసే జాబితా ఆలస్యం చేసినట్లు తెలిసింది. దీంతో ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సభ్యుల జాబితా ఇవ్వగా, సొసైటీ స్థాయిలో ఆ సభ్యులపై సీఈవో విచారణ, వివరాలు తీసుకుని డివిజన్ స్థాయిలో డీఎల్‌సీవో, జిల్లాలో స్థాయిలో డీసీవో నుంచి సహకారశాఖ రాష్ట్ర కమిషనర్‌కు జాబితా పంపారు. ఈ నెలాఖరులోగా ఆ జాబితాకు ప్రభుత్వం ఆమోదం తెలపాల్సిఉండగా, రాష్ట్ర వ్యాప్తంగా 468 సొసైటీల్లో త్రీమెన్ కమిటీల నియామకాలకు ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం జీవో ఆర్టీ నంబర్ 543 జారీ చేసింది. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల్లో 41 సింగిల్ విండోలు ఉండగా, మొదటి విడతగా 13 సొసైటీలకు కమిటీలను ప్రకటించింది. అలాగే చిత్తూరు జిల్లాలో ఏడు, తిరుపతి జిల్లాలో మూడు, వైఎస్ఆర్ కడప జిల్లాలో తొమ్మిది సొసైటీలకు కమిటీలను ప్రకటించింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక, అఫిషియల్ కమిటీనే నియమించింది. ఈ మధ్యలో ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు..ఆయా మండలాల్లోని కూటమి పార్టీల ఆశావహులకు సింగిల్ విండో ఛైర్మన్‌గా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు.

కానీ ఏడాదికాలం అధికారిక పీఏసీ ఉండటంతో అప్పటికీ, ఇప్పటికీ ఆయా మండలాల్లోని అభ్యర్థుల


నిమ్మనపల్లె సహకార సొసైటీ కార్యాలయం

జాబితా మారినట్లు చెబుతున్నారు. తాజాగా ఆయా శాసనసభ్యులు ప్రభుత్వానికి పంపిన జాబితాలకు ఆమోదం లభించింది. అయితే ఒకే సొసైటీకి ఇద్దరు ముగ్గురు పోటీ ఉన్న, గ్రూపు రాజకీయాలున్న నియోజకవర్గాల్లోని మండలాల్లో ఈ ఎంపిక వాయిదా పడినట్లు చెబుతున్నారు. పోటీ అధికంగా ఉన్న స్థానాలకు సంబంధించిన జాబితాలు ఇంకా పంపనట్లు తెలిసింది. నిబంధనల ప్రకారం ఈ నెలాఖరులోగా మిగిలిన విండోలకు కూడా కమిటిని ప్రకటించే విషయంపై ఆశాఖ అధికారులు.. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

13 సింగిల్ విండోల పాలకవర్గాల జాబితా..

కలికిరి: పీలేరు నియోజకవర్గంలోని పీలేరు సొసైటీకి ఛైర్మన్‌గా వై.రెడ్డెప్ప రెడ్డి, డైరెక్టర్లుగా ఎ.పుల్లయ్య, ఎస్.అమానుల్లాల, కలికిరి సింగిల్ విండో ఛైర్మన్‌గా నల్లారి చంద్రకుమార్ రెడ్డి, డైరెక్టర్లుగా జె.సుబ్బయ్య, ఎస్.అల్లాబక్ష, గుర్రంకొండకు ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఎన్. మూర్తిరావు, డైరెక్టర్లుగా ఎంఎస్ సలార్ సాహెబ్, ఎన్.సత్యనారాయణ రెడ్డి, కలకడకు ఎం.వెంకట్రమణ నాయుడు ఛైర్మన్‌గా, ఎం.వెంకట్రమణ, బి.గిరిజమ్మ డైరెక్టర్లుగా, కేవీపల్లెకు ఎన్.సురేష్‌కుమార్ రెడ్డి ఛైర్మన్‌గా కె.వెంకట్రమణ, డి.నారాయణ నాయుడు డైరెక్టర్లుగా, వాయల్పాడు సొసైటీకి కె.కృష్ణా రెడ్డి ఛైర్మన్‌గా, పి.మొహిద్దీన్ ఆలీఖాన్, ఎ.మధు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కోడూరు నియోజకవర్గంలోని వీపీఆర్ కండ్రిగ సొసైటీకి ఛైర్మన్‌గా డి.కృష్ణంరాజు, డైరెక్టరుగా సి.వెంకట్రామయ్య, ఎం.నరసింహులు, ఆర్ఆర్ పురం సొసైటీకి తిమ్మిసెట్టి సుబ్రమణ్యం ఛైర్మన్‌గా, బి.చంద్రయ్య, కె.మునీంద్ర డైరెక్టర్లుగా, చిట్వేలుకు మద్దిన సుమిత్ర ఛైర్‌పర్సన్‌గా, గూడూరు నాగరాజ, మురగాని వెంకట్రమణ డైరెక్టర్లుగా నియామకాలు పొందారు. రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం సరస్వతిపల్లె సొసైటీకి గాలివీటి సురేంద్ర రెడ్డి ఛైర్మన్‌గా, పి.నాగేంద్ర, పి.నాగరాజ డైరెక్టర్లుగా, లక్కిరెడ్డిపల్లె మండలంలోని మద్దిరేవుల సొసైటీకి బత్తిన దేవేంద్ర రెడ్డి ఛైర్మన్‌గా జి.రెడ్డెయ్య, వి.బాబాఫక్రుద్దీన్ డైరెక్టర్లుగా, రామాపురం మండలంలోని కొలిమివాండ్లపల్లె సొసైటీకి అయోధ్యపురం భాస్కర్ రెడ్డి ఛైర్మన్‌గా, ఎన్.సహదేవ రెడ్డి, సి.చంద్రశేఖర్, డైరెక్టర్లుగా, గాలివీడు మండలంలోని నూలివీడు ప్యాక్స్‌కు పేరం ప్రభాకర్ రెడ్డి చెర్మన్‌గా, పి.మిట్టేనాయక్, బి.లోకేశ్వర డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

డిజిటల్ ఎంసీపీలు పూర్తి చేయాలి



వెలుగు ఏపీఎంలకు సూచనలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ

మదనపల్లె టౌన్, జూలై 8 (ఆంధ్ర జ్యోతి): స్వయం సహాయక సంఘాల డిజిటల్ ఎంసీపీలు పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ సూచించారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాయలంలో నిర్వహించిన జేఎంఎల్‌బీసీ సమావేశంలో పీడీ మాట్లాడుతూ 2025-26కు గ్రామాల్లో మహిళా సంఘాల డిజిటల్ ఎంసీపీలు పూర్తి చేసే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. బ్యాంకు లింకేజి, స్త్రీనిధి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సంఘ సభ్యులకు జీవనోపాధి కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. సభ్యుల నుంచి రుణాల రికవరీ సమయానికి పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో ఏపీఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ సీసీలతో సమావేశం నిర్వహించి ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బీపీఎం లక్ష్మీప్రసాదరెడ్డి, బ్యాంకు లింకేజి బీపీఎం, క్లస్టర్‌లోని అన్ని మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ రమేష్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో గృహనిర్మాణ పనులను తక్షణం పూర్తి చేసేందుకు కృషి చేయాలని హౌసింగ్ ఈఈ రమేష్‌రెడ్డి తమ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం డీఈ వెంకటరెడ్డి, ఇన్‌చార్జ్ ఏఈ శ్రీకాంత్‌తో కలసి మండలంలోని కందుకూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన గృహాలకు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసిందని, లబ్ధిదారులు దీనిని దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అందుకే నిర్మాణాలను పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు


పశుగ్రాసం పెంపుపై రైతులకు వివరిస్తున్న గుణశేఖర్ పిళ్లై

నందలూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. నందలూరు మండలం పాటూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాల్లో ఆయన పశుగ్రాసాల్లో రకాలు ప్రాముఖ్యత, సాగులో మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ విజయ భాస్కర్‌రావు, రాజంపేట సహాయ సంచాలకులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ లోకేష్, నందలూరు పశువైద్యులు ఈశ్వర్‌ప్రసాద్, డాక్టర్ మాధవీలత, జేవీవోలు సుగుణ, గంగులయ్య, వీఏ సుదర్శన్‌రెడ్డి, ఏహెచ్‌లే జాహ్నవి, శ్రీనాథ్, సుస్మిత, శివరాం, గులాబ్‌జాన్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్



జనసేనపార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన నాయకులు

చిట్వేలి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రైల్వే కోడూరు నియోజక వర్గ అభి వృద్ధే తన ధ్యేయమని, కోడూరును అన్నివిధాల అభివృద్ధి చేయ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. మంగళవారం చిట్వేలి జనసేనపార్టీ కార్యాలయంలో ఆయన విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విమర్శలకు ఆయన స్పందిస్తూ గత పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేశారని ఆరోపించారు. వేదిక ఏర్పాటు చేస్తే ఎవరి కాలంలో అభివృద్ధి జరిగిందో మాట్లాడుకుందామని సవాల్ విసిరారు. రోడ్లు, పాఠశాలలు, పెన్షన్‌లు వంటి అభివృద్ధి కార్య క్రమాల్లో ముందుకు దూసుకు పోతున్నామన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గా నికి ఏమి చేశారో ప్రజలకు వివ రించాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే పంచాయతీరాజ్ నిధులు తెప్పించింది కేవలం రూ.12 కోట్లు మాత్రమేనని, ఇప్పటికి అరవ శ్రీధర్ తెచ్చిన నిధులు రూ.32 కోట్లు అని ఎద్దేవా చేశారు. జనసేన మండల నాయకుడు మాదాసు నరసింహ, జోగినేని మణి మాట్లాడుతూ అరవ శ్రీధర్‌ను విమర్శించే స్థాయి సొంత ఊరికే బ్రిడ్జి కట్టుకోలేని మాజీ ఎమ్మెల్యేకు లేదన్నారు. కార్యక్రమంలో తుపాకుల పెంచలయ్య, రియాజ్, సుధీర్‌రెడ్డి, శివశంకర్, మాదాసు శివ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి'


బైకు ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు

రాజంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతంచేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యా లయం నుంచి పాతబస్టాండు వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవి కుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాపాడాలని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండు చేశారు. కార్మికులపై పనిభారం తగ్గించి, లేబర్‌కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు.

శేషవాహనంపై సిద్దేశ్వరస్వామి


శేషవాహనంపై ఊరేగుతున్న సిద్దేశ్వరస్వామి

రాజంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తాళ్లపాకలోని చెన్నకేశవ, సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సిద్దేశర్వస్వామి శేష వాహనంపై దర్శనమిచ్చారు. చెన్న కేశవ స్వామిని పల్లకీపై ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

రైల్వేకోడూరు రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంధంవాడ్లపల్లి సమీపంలో మంగళవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. రైల్వేకోడూరు ఎస్ఐ లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు చిట్వేల్ మండలం మల్లెంవారిపల్లెకు చెందిన కేనేటి పెంచలయ్య(45) కోడూరు పట్టణంలో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఆయన చిట్వేలుకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. మృత దేహాన్ని కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

హార్డ్‌వేర్ దుకాణంలో అగ్నిప్రమాదం

● రూ. 30 లక్షలు నష్టం ● ఆందోళనతో యజమాని ఆస్పత్రి పాలు



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రైల్వేకోడూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న వెంకటరమణ హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్ దుకా ణంలో మంగళవారం తెల్లవారు జాము న మంటలు చెలరేగి రూ. 30 లక్షలు నష్టం వాటిల్లినట్లు యజమాని చెన్నం శెట్టి వెంకటరమణ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి దు కాణం కట్టేసి ఇంటికి వెళ్లిపోయారు. తెల్లవారు జాము న విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కార ణంగా మంటలు భారీ ఎత్తున మంట లు చెలరేగడం గమనించిన చుట్టుపక్కల వారు దుకాణ యజమానికి స మాచారం అందించారు. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న యజమాని దుకాణం కాలిపోతున్న దృశ్యాన్ని చూసి ఆందోళనకు గురై ఆస్పత్రి పాలయ్యాడు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలు పక్క దుకాణాలకు అంటుకోకుండా చర్యలు తీసుకున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కురబలకోట, జూలై 8(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ నెల 5న కురబలకోట రైల్వే గేటు సమీపంలో బొలెరో -ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు గాయపడిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పెద్దమండ్యం మండలం ముసలికుంట పంచాయతీ దట్టేనాయక్ తాండాకు చెందిన బాలాజీ నాయక్ (30) తిరుపతి రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపా. అలాగే అంగళ్లుకు చెందిన గణేష్, నాగవేణి దంపతుల కుమారుడు రెడ్డెప్పచారి(21) ఈ నెల 4న ఇంట్లో సిగరెట్ తాగుతుండగా తల్లి దండ్రులు చూసి మందలించడంతో పురుగుల మందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతను కూడా తిరుపతి రుయాలో చికిత్స పొంతుతూ మృతి చెందాడు.

గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదు

రైల్వేకోడూరు రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు తనపై దాడి చేశారని శెట్టిగుంట గ్రామానికి చెందిన షేక్ హాజీబాషా మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు బాలపల్లిలోని తన నివాసంలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు చొక్కా పట్టుకుని వాహనంలోకి బలవంతంగా ఎక్కించి దాడి చేశారని తెలిపారు. అనంతరం శెట్టి గుంట వద్ద ఉన్న మర్రిచెట్టు వద్ద వదిలేసి వెళ్లిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

గణపతి విగ్రహం ధ్వంసంపై కేసు నమోదు

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గుండ్లూరులో గ్రామంలో అతి పురాతనమైన వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై ఎట్టకేలకు మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విగ్రహాన్ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడానికి ప్రయత్నించడంపై సోమవారం స్థానికులు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారు. ఈ విషయంపై మంగళవారం ఆంధ్రజ్యోతిలో సమగ్ర కథనం ప్రచురితమైంది. కలికిరి పోలీసు ఇన్‌స్పెక్టరు రెడ్డిశేఖర్ రెడ్డి సెలవులో వెళ్లడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఏఎస్ఐ జోసెఫ్ మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

'సూర్యఘర్' అమలుకు బ్యాంకులు సహకరించాలి

● కలెక్టర్ చామకూరి శ్రీధర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం అమలుకు బ్యాంకులు సహకరించాలని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా జన్‌ధన్ యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని బ్యాంకుల అధికారులను, జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధ్యక్షతన లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరగబోయే ఆర్థిక ప్రచార కార్యక్రమాలను జిల్లా పంచాయతీ శాఖ అధికారితో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలు ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలన్నారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో తెరచిన, వాడుకలో లేని అకౌంట్లను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కోసం పంటల బీమా, ఎస్‌హెచ్‌జీ రుణాలు, ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పై అవగాహన కల్పించాలన్నారు. పంటల బీమా పథకాలను రైతులందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కోటిరెడ్డి స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్, ఏపీజీబీ విజయవిహారి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమా.. చెత్త కుప్పా? : డీపీవో


డంపింగ్ యార్డులో అధికారులతో మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ

సుండుపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): రహదారులపై చెత్త కుప్పలుకుప్పలుగా దర్శనమిస్తోంది, పంచాయతీ సెక్రటరీలు, కార్మికులు ఉన్నారా లేదా అని డీపీవో రాధమ్మ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం సుండుపల్లెకు సమీపంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ నిల్వ ఉంచడం, నిప్పు పెట్టడం ప్రమాదకరమన్నారు. పందుల బెడద అధికంగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో పందులు పెంచుతున్న వారికి నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో మండల కేంద్రం నుంచి పందులను బయటకి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 23 మంది పంచాయతీ సహాయకులున్నా మండల కేంద్రంలో చెత్త కుప్పలు దర్శనం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న అంగళ్లను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. మురుగు కాలువలు శుభ్రం చేయకపోతే దోమలు అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీల సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు.

పారిశుధ్యంపైన ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీశ్, జనసేన సీనియర్ నాయకులు రామశ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు సుబ్బరామరాజు, ఈవోపీఆర్‌డీ సురేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 36 అమలు చేయాలని అర్ధనగ్న ప్రదర్శన


అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

రాయచోటిటౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 అమలు చేయాలంటూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, శంకరయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. పని గంటలు పెంచి కేవలం రూ.15 వేల వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు కూడా పారిశుధ్య కార్మికులతో సమానంగా రూ.21 వేల వేతనం ఇవ్వాలని, వయో పరిమితిని 62 సంవత్సరాలకు పెంచి పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, రక్షణ పరికరాలతో పాటు, నాణ్యమైన పనిముట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల ధర్నాకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు టీవీ రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు దేవా, రమేశ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, మౌనిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనలో ఆశ కార్యకర్తల పాత్ర కీలకం

● డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య

రాయచోటిటౌన్, జూలై8(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశాఖలో ముఖ్యమైన సూచికల లక్ష్యసాధనలో ఆశ కార్యకర్తల పాత్ర కీలకమైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాలుగు పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రక్తహీనతను ఎలా అధిగమించాలి, కుటుంబ నియంత్రణ పద్ధతులు, ఈ ఆశ యాప్ నిర్వహించడంపై అవగాహన కల్పించారు. గత నెలలో నిర్వహించిన మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు, సికిల్ సెల్ అనీమియా డే, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈనెల డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించాలని, ఆశ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి ప్రగతిని సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రియాజ్ బేగ్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, యూపీహెచ్‌సీల వైద్యులు, డీఎంవో రామ చంద్రారెడ్డి, డిప్యూటీ హెచ్‌ఈవో బలరామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వలపు వల.. చిక్కితే విలవిల

వీడియో కాల్స్ వస్తే...

తెలియని నెంబర్ల నుంచి మనకు వీడియో కాల్స్ వస్తున్నట్లయితే.. ఫోను ఎత్తిన వెంటనే మన ముఖం చూపించకుండా వారిని గమ నించాలి. మన ఫేస్ చూపించినట్లయితే మన ఫొటోలు, డేటాను సేకరించి.. ఆ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడ తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు దోచుకుంటారు.

న్యూడ్ వీడియోస్‌తో రెచ్చగొడతారు

మాయలో పడితే మీ ఖాతాలో డబ్బులు ఖాళీనే..

కడప క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మగాడి వీక్‌నెస్సే వారికి ఆయుధం. తియ్యటి మాటలతో పలకరిస్తారు. ఆపై న్యూడ్ వీడియోలతో రెచ్చగొడతారు. వీరి మాయలో పడితే మాత్రం మీ ఖాతాలోని డబ్బులను ఖాళీ చేసేస్తారు. సైబర్ నేరగాళ్లు మేట్రిమోని, ఫ్రెండ్ యాప్, వివాహాలకు సంబంధించిన వచ్చే వెబ్‌సైట్‌లను కొంత మంది నమ్మి క్లిక్ చేయడంతో పాటు వ్యక్తిగత వివరాలు వారికి చెప్పడంతో వారు మొదట వీడియో కాల్స్ చేస్తారు. అలా ఒకరికొకరు బాగా మాట్లాడిన తరువాత ఇరువురు దుస్తులు లేకుండా మాట్లాడుకునేలా చేస్తారు. కట్ చేస్తే.. ఆపై వరుసగా సైబర్ నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తూ వీరి ఫొటోలు మార్ఫింగ్‌లతో మన మొబైల్‌లోని కాంటాక్ట్ నెంబర్లకు పోస్టింగులు పెడతామని.. సోషల్ మీడియాలో వీడియోస్ వైరల్ చేస్తామంటూ బ్లాక్‌మెయిల్‌కు దిగి అందిన కాడికి డబ్బులు దోచుకుంటున్నారు.

రిటైర్డ్ ఉద్యోగులు, విద్యావంతులే టార్గెట్

ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని యాప్స్ డౌన్‌లోడ్ చేసుకున్నవారికి సైబర్ నేరగాళ్లు వల వేస్తారు. మెసేజ్‌లు, ఈమెయిల్స్ పంపుతారు. ఫోనులో హాయ్ అంటూ అమ్మాయిలు పలకరిస్తారు. మీతో మాట్లాడాలంటూ మాటలు కలుపుతారు. చాట్ చేస్తారు.. తరువాత ఆ మొబైల్‌ను హ్యాక్ చేస్తారు. ఫేస్‌బుక్ కానీ, వాట్సప్ లలో కానీ అశ్లీలంగా ఉన్న ఫొటోలు పంపుతారు. ఇక అప్పటి నుంచి ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడుతూ వస్తారు. వీడియోలు బయటికి వస్తే ఎక్కడ తమ పరువు పోతుం దేమోనని భయంతో వారు అడిగిన మొత్తం చాలా మంది చెల్లించు కుంటున్నారు. ఇలా మోసపోయేవాళ్లను మరింత బెదిరిస్తారు. దీంతో చేసేది లేక కొందరు అప్పులు చేసి మరీ వీరికి డబ్బులు ఇచ్చే పరిస్థితి. ముఖ్యంగా ఫేక్ వెబ్‌సైట్‌లు డౌన్‌లోడ్ చేయడం ఎంత ప్రమాదకరమో అనే విషయం సెల్ ఫోను వాడే ప్రతి ఒక్కరూ తెలుసుకుంటేనే మంచిది. ముఖ్యంగా పెళ్లి సంబంధాల కోసం సోషల్ మీడియాను ఆశ్రయిం చేవారి పట్ల సైబర్ నేరగాళ్ల నిఘా ఉంటుంది. అజాగ్రత్తగా ఉంటే డబ్బులు పోవడంతో పాటు మన పరువు ప్రతిష్టలు సైతం పోవాల్సిందే.



జిల్లాలో ఇటీవల మోసపోయిన బాధితులు

జిల్లా వ్యాప్తంగా ఈ ఐదు నెలల్లోనే ఇలాంటి ఫిర్యాదులు దాదాపు పది వర కు పోలీసులకు అందాయి. దాదాపు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల మేర బాధితులు పోగొట్టుకున్నట్లు తెలుస్తుంది.

- ప్రొద్దుటూరుకు చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి మ్యాట్రిమోని వెబ్‌సైట్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. అంతలోనే ఓ మహిళ ఆయనకు వీడియో కాల్ ద్వారా ఫోను చేసింది. ఫోను ఎత్తిన తరువాత అతని ఫోటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతా మంటూ బెదిరింపులకు పాల్పడి దాదాపు రూ.4లక్షలు గుంజేశారు.
- కడపకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఓ వెబ్‌సైట్‌లోకి వెళ్లి యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ఆ ఉద్యోగికి ఒక వీడియో కాల్ రావడంతో స్పందించిన అతన్ని తరువాత బ్లాక్‌మెయిల్ చేయడంతో రూ.3.50 లక్షలు సైబర్ నేరగాళ్లకు చెల్లించాల్సి వచ్చింది.
- కమలాపురానికి చెందిన ఓ వ్యక్తికి సైబర్ నేరగాళ్లు ఫోను చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతుండడంతో దాదాపు రూ.60వేలు వరకు పోగొట్టుకున్నారు. వీరు మార్ఫింగ్ ఫొటోల కారణంగా సైబర్ నేరగాళ్లు బెదిరిస్తే వారి మాటలకు బెదిరిపోయి అడిగినంత డబ్బులు ఇచ్చేస్తున్నారు. వీరి దగ్గర లేకపోయినా మరీ అప్పు తెచ్చి కడుతున్నారు. ఇలా కడుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు వీరిని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూనే ఉంటారు. చివరికి సైబర్ నేరగాళ్ల బ్లాక్‌మెయిల్ తట్టుకోలేక పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి అన్‌నౌన్ నెంబరు నుంచి వీడియోకాల్స్ చేస్తే అప్రమత్తంగా ఉండ డంతో పాటు అదే సమయంలో సంబంధిత పోలీసులకు సమా చారం అందిస్తే... చాలా వరకు ఇలాంటి నేరాలు జరగకుండా చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

భారీ స్కోరు దిశగా కడప జట్టు



ప్రణీల్‌రెడ్డి, సుదర్శన్, రోహిత్‌వర్మ, సాయిగణేశ్

కడప స్పోర్ట్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్ 19 మెన్స్ మూడురోజుల క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా మంగళవారం స్థానిక రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప- అనంతపురం జట్లమధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో టాస్ నెగ్గిన కడప జట్టు తొలి ఇన్నింగ్స్‌కు బ్యాటింగ్ ఎంచుకుని మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 88.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 461 పరుగులు భారీ స్కోరు సాధించింది. ఇందులో ఆర్.ప్రణీల్‌కుమార్‌రెడ్డి 108 (138 బంతులు), అలాగే టి.సుదర్శన్ 114 పరుగులు (109 బంతులు), రోహిత్‌వర్మ 85 పరుగులు, ఆర్థిత్ రెడ్డి 70 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో నిలిచి జట్టు భారీ స్కోరుకు బాటలు వేశారు. బౌలింగ్ విభాగంలో అనంతపురం జట్టు బౌలర్లు నవదీప్, వీరారెడ్డి చెరో మూడు వికెట్లు తీశారు.

కేవోఆర్ఎం మైదానంలో....

నగర శివారు ప్రాంత కేవోఆర్ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు-చిత్తూరు జట్లమధ్య మరో మ్యాచ్ మంగళవారం జరిగింది. ఇందులో టాస్ నెగ్గిన కర్నూలు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగి 77.4 ఓవర్లలో 282 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో సాయి గణేశ్ 98 పరుగులు, భార్గవ్ 54 పరుగులు సాధించారు. బౌలింగ్ విభాగంలో చిత్తూరు జట్టు బౌలర్లు సాయి చరణ్ 4 వికెట్లు, కశ్యప్‌గని 2 వికెట్లు, సిరాజ్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమయానికి నాలుగు ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 11 పరుగులు సాధించింది.

సింహాద్రిపురం, జమ్మలమడుగు మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామకం

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రిపురం ఏఎంసీకి హోదా రీత్యా ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గౌరవాధ్యక్షులుగా, చైర్మన్‌గా బండి సూరారెడ్డి, వైస్ చైర్మన్‌గా వి.ఓబులేశును, 13 మంది సభ్యులను నియమించారు. వీరు కాకుండా అంకాలమ్మ గూడూరు సింగిల్ విండ్ పర్సన్ ఇన్‌చార్జి, పశుసంవర్థక శాఖ సింహాద్రిపురం ఏడీని, సింహాద్రిపురం సర్పంచును, మార్కెటింగ్ శాఖ జిల్లా డీఏటీని కూడా నామినేట్ చేశారు.

ఇక జమ్మలమడుగు మార్కెట్ కమిటీకి గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, చైర్మన్‌గా సింగంరెడ్డి నాగేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్‌గా తుమ్మలూరు మల్లికార్జునను నియమించారు. సభ్యులుగా 12 మందిని నియమించారు. ప్రొద్దుటూరు సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జిని, ప్రొద్దుటూరు వ్యవసాయ శాఖ ఏడీని, జమ్మలమడుగు నగరపంచాయతీ ప్రత్యేక అధికారిని, జిల్లా మార్కెటింగ్ శాఖ డీఏటీని నియమించారు. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఎక్-అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

పూల విక్రయ హక్కు బహిరంగ వేలం వాయిదా

చక్రాయపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గండి క్షేత్రంలో జరగనున్న శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా మంగళవారం పలు వాటికి అధికారులు బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లు నిర్వహించారు. వీటిలో పూల విక్రయం, షాపింగ్ కాంప్లెక్స్, ప్రత్యేక పుష్పాలంకరణ హక్కునకు సంబంధించి బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లు వాయిదా చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకట సుబ్బయ్య తెలిపారు. వీటికి 16వ తేదీ ఇ-టెండర్/సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ దీపాలంకరణ కోసం సీల్డ్ టెండర్ బాక్స్ తెరువగా మూడు కొటేషన్లు వచ్చాయన్నారు. అందులో మణికంఠరెడ్డి రూ.2,77,650కు మిగిలిన ఇద్దరి కంటే తక్కువ మొత్తంకు కోట్ చేయడం జరిగిందన్నారు. అలాగే పందిర్లు, బారికేడ్స్ ఏర్పాటుకు సంబంధించి మూడు కొటేషన్లు రాగా డి.జగదీశ్వర్‌రెడ్డి మిగిలిన ఇద్దరి కంటే తక్కువ మొత్తానికి కోడ్ చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ అధికారి కార్యాలయ ఇన్‌స్పెక్టర్ జనార్దన్, చైర్మన్ కృష్ణతేజ, మాజీచైర్మన్ కల్లూరు వెంకటస్వామి, అర్చకులు, అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

ప్రతి హామీ నెరవేరుస్తున్న చంద్రబాబు : మంత్రి సవిత



చెన్నూరు బెస్తకాలనీలో మత్స్యకారులు బహూకరించిన చేపలను చూపుతున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి

చెన్నూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చెన్నూరు బెస్త కాలనీలో ఆమె ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కాలనీలోని మత్స్యకారులు వారికి స్వాగతం పలికి చేపలను బహూకరించడంతో సంతోషం వ్యక్తం చేసి వాటిని ప్రదర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చెన్నూరు మండలంలో రూ.10కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కేసీ కెనాల్‌లో నీరు సక్రమంగా పారేలా పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. ఎమ్మెల్యే చైతన్యరెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో ఊరూరుకి ఎంతో చేశామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రతి గ్రామంలో సమస్యలు తీర్చి ప్రజల్లోకి వెళతామన్నారు. గత ప్రభుత్వం ఉన్న కంపెనీలను పారిపోయేలా చేస్తే చంద్రబాబు పాలనలో వెళ్లిపోయిన కంపెనీలను రప్పించడంతో పాటు కొత్త కంపెనీలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బెస్తకార సాధికార కమిటీ సభ్యుడు మల్లె చిన్నసుబ్బయ్య మత్స్యకారుల సమస్యలపై మంత్రికి విన్నవించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. బీసీ నేత గుగ్గిళ్ల చాణక్య చేనేతల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. కొండపేట మాజీ సర్పంచ్ మన్యం మోహన్‌రెడ్డి పాఠశాల స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, వైస్‌చైర్మన్ ఆకుల చలపతి, టీడీపీ నేతలు పాలగిరి పెద్దసుబ్బారెడ్డి, ఆవుల పవన్ కుమార్‌రెడ్డి, ఆకుల ప్రసాద్‌బాబు, వేల్పుల సుబ్రహ్మణ్యం, వెంకటసుబ్బారెడ్డి, బడి గింజల మురళి, గుగ్గిళ్ల చాణుక్య, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికలు

కడప స్పోర్ట్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నగర రిమ్స్ సమీపంలో గల వైయస్ఆర్ క్రీడా పాఠశాలలో 4, 5, తరగతుల ప్రవేశానికి ఈనెల 9, 11, తేదీలలో జిల్లాస్థాయి ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి వెల్లడించారు. 9వ తేదీ బుధవారం 4వ తరగతి ప్రవేశానికి, 11వ తేదీ శుక్రవారం 5వ తరగతి ప్రవేశానికై జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌డిఓ) స్టేడియంలో జరుగనున్నాయన్నారు. ఎంపికలకు హాజరయ్యే ఔత్సాహికులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు సెట్స్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలన్నారు. ప్రాథమికస్థాయి వైద్య పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి ఎంపికలలో పాల్గొనేందుకు అర్హులన్నారు.

శాసన నైపుణ్యం పెంపొందించుకోవాలి

- సీనియర్ సివిల్ జడ్జి బాబాపక్రుద్దీన్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబాపక్రుద్దీన్

కడప రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికార సంస్థ పరిధిలో పనిచేసే లీగల్, ప్యానల్ అడ్వకేట్స్ శాసన పరిజ్ఞానంపై నైపుణ్యాన్ని పెంపొందించుకుని తద్వారా న్యాయ విషయాలను ప్రజలకు పరిచయం చేసి సమాజాభివృద్ధికి పాటుపడాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాపక్రుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్‌లో ఫ్యానల్ అడ్వకేట్స్‌కు శాసన నైపుణ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయ విషయాలను ప్రజా న్యాయపీఠం ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వలన ప్రజల అభివృద్ధితో పాటు, సమాజ శ్రేయసుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. అలాగే నల్సా పథకాలపై న్యాయసేవల సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో ఫ్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయసేవల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

వీరపునాయునిపల్లె / వేముల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మినుము పంట సాగులో సస్యరక్షణచర్యలు చేపట్టాలని ఏవో శ్యామ్‌బాబు తెలిపారు. మండలంలోని గోనుమాకుల పల్లె గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మినుముపంటను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ మినుము పంటలో రసం పీల్చే పురుగు ఉధృతిని అదుపులో ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే వేముల మండలంలోని శేషన్నగారిపల్లె, బెస్తవారిపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని సూచించారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు



గంజాయి విక్రయదారుల అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

ప్రొద్దుటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ డీమార్ట్ సర్కిల్లో ఆరుగురు గంజాయి విక్రయదారులను మంగళవారం అరెస్టు చేసిన ట్లు ఎక్సైజ్ సీఐ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. వీరి వద్ద నుంచి 2400 గ్రాముల గంజాయితో పాటు ఒక టూవీలర్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కె.నాగేంద్ర, పి.బాబు, డి.గురుతేజరెడ్డి, బి.మోహన్, లాల్‌నాయక్, జగ దీష్ చదువులు మధ్యలో ఆపేసి చెడు స్నేహాల ప్రభావంతో గంజాయి తాగడం, అమ్మకాలు చేయడానికి అలవాటు పడి నట్లు తెలిపారు. ప్రొద్దుటూరులో పలు కాలేజీలో చదివే విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని గంజాయిని పొట్లాల రూపంలో విక్రయాలు సాగించేవారని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసు దాడులు

జమ్మలమడుగు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ఈడిగపేట బుర్జు సమీపంలో మంగళవారం వ్యభిచార గృహంపై పోలీసులు దాడులు నిర్వహించారు. రాబడిన సమాచారం మేరకు ఎస్ఐలు హైమావతి, రామకృష్ణ, పోలీసులతో కలిసి దాడులు నిర్వహించినట్లు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. వ్యభిచార గృహంపై దాడి చేసి ఆ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళతోపాటు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలో, గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే పట్టణంలో ఎవరైనా మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే బాధితులు స్టేషన్‌కు సమాచారం ఇస్తే.. అల్లరి మూకలను అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు లక్ష్మీనరసింహస్వామి భూముల కౌలు వేలం

చిన్నమండెం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవగుడిపల్లె గ్రామ పంచాయతీ మాండవ్యనది ఒడ్డున వెలసిన మండెం లక్ష్మీ నరసింహస్వామి భూములకు నేటి ఉదయం 10 గంటలకు కౌలు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈవో కొండారెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల కాలపరిమితికి ఈ భూముల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. పాల్గొనే వారు రూ.వెయ్యి ధరావత్తు కింద చెల్లించాలని, వేలం దక్కించుకున్న వెంటనే మొత్తం చెల్లించాలన్నారు.

అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం..

- పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శిస్తున్న బీటెక్ రవి

వేంపల్లె, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం, ధైర్యంగా ఉండాలని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి బాలిక కుటుంబానికి ధైర్యం చెప్పారు. వేంపల్లె మండలం పక్కీరుపల్లెకు చెందిన సయ్యద్ సుమియ అదృశ్యమై రాత్రి అడవిలో ఆచూకీ లభించిన విషయం తెలిసింది.

కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను మంగళవారం బీటెక్ రవి పరామర్శించారు. తప్పుచేసిన యువకులను కఠినంగా శిక్ష పడేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌పై అల్లరిమూకలు దాడి చేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, కన్వీనర్ మునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీ ప్రధాన కాలువలో గోడ నిర్మాణం

- పెండింగ్ పనుల పూర్తికి చర్యలు



దువ్వూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం రిజర్వాయర్ నీటితో నిండడం.. దిగువనున్న ప్రాజెక్టులకు సాగు, తాగునీరు వదులుతుండడంతో అధికారుల్లో చలనం మొదలైంది. కేసీ ప్రధాన కాలువలో నెలకొన్న అరకొర పెండింగ్ పనులపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా దువ్వూరు మండలం ఇడమడక సమీపంలోని 244.200 కి.మీ. వద్ద పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇక్కడ వక్కిలేరు అక్విడెక్ వద్ద కేసీ ప్రధాన కాలువలో కిందటి సంవత్సరం రిటైనింగ్‌వాల్ దెబ్బతింది. గండిపడుతున్న నేపథ్యంలో అప్పట్లో ఇసుక బ్యాగులతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. అప్పట్లోనే నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. ప్రస్తుతం కేసీ అధికారులు చొరవ తీసుకుని కాంట్రాక్టర్‌ను పనులు చేసేందుకు పురమాయించారు. పనులు చేయిస్తున్న ఇడమడక ఏఈ జమాల్‌వల్లి మాట్లాడుతూ రూ.9.5 లక్షల నిధులతో ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల్లో పని పూర్తవుతుందన్నారు. తూముల్లో పాడైన షెట్టర్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పరిచే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఏఈ వివరించారు.

ఇడమడక వద్ద కేసీ కాలువలో జరుగుతున్న రిటైనింగ్‌వాల్ నిర్మాణం

పండ్ల తోటల పెంపకంతో ఆర్థిక భరోసా

● కుడా చైర్మన్ ముక్కారూపానందరెడ్డి



పండ్ల మొక్కలను నాటిన ముక్కారూపానందరెడ్డి

రైల్వేకోడూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పండ్ల మొక్కల పెంపకంతో ఆర్థిక భరోసానే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా ఉంటుందని కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని బయనపల్లెలో ఉపాధి హామీ నిధులతో మంజూరైన పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పండ్ల మొక్కల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి కట్టుబడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి, ఎంపీడీవో నాగార్జునరావు, ఉపాధి హామీ పథక ఏపీవో మృత్యుంజేయరావు, మాజీ సర్పంచ్ గడికోట సుబ్బరాయుడు, కూటమి నాయకుడు బత్తిన వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు పండ్ల తోటలను పెంచాలి

సిద్దవటం, జూలై 8(ఆంధ్రజ్యోతి): రైతులు పండ్లతోటలను పెంచాలని కడప జిల్లా ఉపాధి హామీ విజిలెన్స్ అధికారి జుబేదా తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన సిద్దవటం, ఎగువపేట గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన మామిడి మొక్కలను ఆమె నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాకరాపేట, పొన్నవోలు, సిద్దవటం గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో దాదాపు 850 మొక్కలు నాటడం జరిగిందని, మామిడి తోటల సాగుకు తగు సలహాలు, సూచనల కోసం స్థానిక ఏపీవో, ఎంపీడీవోను సంప్రదించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిరాజకుమారి, ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడమే లక్ష్యం

నందలూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జి పసుపులేటి ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు నాటే కార్యక్రమాన్ని పాటూరు గ్రామ పంచాయతీలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా వంద శాతం ఉచితంగా చిన్న, సన్నకారు రైతులకు పండ్ల మొక్కలు, ఎరువులను అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గుణశేఖర్‌పిళ్లై, ఎంపీడీవో రాధాకృష్ణన్, ఏపీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

● ఎమ్మెల్యే అరవ శ్రీధర్



నల్లపురెడ్డిపల్లెలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే శ్రీధర్

పెనగలూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు తమ తల్లి పేరిట ఒక మొక్క నాటాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కోరారు. మంగళవారం నల్లపురెడ్డిపల్లె గ్రామ పరిధిలో లేబాక సానమ్మ పొలంలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన మొక్కల పెంపకాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీబీ డైరెక్టర్ లేబాక శ్రీనివాసులరెడ్డి, వార్డుమెంబర్లు ఎల్.రెడ్డయ్యరెడ్డి, ఊటుకూరు పాల్‌రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

● 'సుపరిపాలనలో తొలి అడుగు'లో పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు



సుండుపల్లెలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్న జగన్‌మోహన్‌రాజు

సుండుపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి, సంక్షేమమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు తెలిపారు. మంగళవారం సుండుపల్లె మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. 164 స్థానాలతో అఖండ మెజారిటీని అందించిన రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి కష్టపడుతున్నారన్నారు. వైసీపీ నాయకుల తప్పుడు, అసత్య ప్రచారాలను నమ్మకూడదన్నారు. ఐదు సంవత్సరాలు ఇంటి నుండి బయటకు రాని జగన్‌మోహన్‌రెడ్డి రోడ్డు మీదికి వచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, గ్రామ అధ్యక్షుడు సుబ్బరామయ్య, శివరాం, ప్రసాద్‌రాజు, మోహన్ బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం

రాయచోటిటౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని 115వ బూత్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి, వీరభద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీప్రసాద్, నాయకులు సగీర్, ఆసిఫ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకం లాభదాయకం

లక్కిరెడ్డిపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): పండ్ల తోటల పెంపకం రైతులకు ఎంతో లాభదాయకమని టీడీపీ మండల ఇన్‌చార్జి యనమల మదన్‌మోహన్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం దిన్నెపాడు, లక్కిరెడ్డిపల్లె, చింతకుంటపల్లి, పర్వతిరెడ్డిగారిపల్లె గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం తొందరలో అమలవుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సభ్యులు జయరాం, ధర్మరాజు, లక్ష్మీరాజు, నరసరాజు, మాజీ సర్పంచ్ దేవానందరెడ్డి, సిద్దక వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

రామాపురం, జూలై 8(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, సుధాకర్, దనుంజయ, నాగరాజు, రాజానాయక్, ధర్మయ్య అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లెలోని సూర్యనారాయణపురం, రాచపల్లి గ్రామాల్లో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులు ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరహరి, వెంకట్రమణ, గంగయ్య, యల్లయ్య, సుబ్బరాయుడు, వెంకటయ్య, వెంకటేశులు పాల్గొన్నారు.



దిన్నెపాడు గ్రామంలో మొక్కలు నాటుతున్న మదన్‌మోహన్, టీడీపీ నాయకులు



సూర్యనారాయణపురంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

ఓటు నమోదును పక్కాగా చేయాలి

రైల్వేకోడూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఓటు నమోదును పక్కా చేయాలని తహసీల్దార్ యామిని తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరు రెవెన్యూశాఖ కార్యాలయం సభాభవనంలో ఓబులవారిపల్లె బూత్‌లెవల్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు నమోదు చేసేటప్పుడు ప్రజలతో మర్యాదగా మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో శిక్షకులు ముజీబ్, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి మధుసూదన, తహసీల్దార్ అమర్‌నాథ్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ వెంకటరమణయ్య పాల్గొన్నారు.

పొన్నవోలు పంచాయతీ సెక్రటరీగా లలిత

సిద్దవటం, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిన సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలోని పొన్నవోలు పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న విజయ్ కొండాపురం మండలానికి బదిలీ కావడంతో వేంపల్లె మండలం నుంచి లలిత పొన్నవోలు పంచాయతీ సెక్రటరీగా నియమితులయ్యారు.

రేపు మెగా పీటీఎం

రాయచోటిటౌన్, జూలై8(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 10 తేదీన రాయచోటి మండల పరిధిలోని చెన్నముక్కపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ ఉంటుందని రాయచోటి మండల ప్రత్యేక అధికారి నాగభూషణం అన్నారు. మంగళవారం సాయంత్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థుల ఉన్నతి కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసింహ కుమార్, ఎస్ఐ బాలకృష్ణ, మండల విద్యా శాఖ అధికారులు బాలాజీనా యక్, వెంకటశివారెడ్డి, ఎంపీడీవో సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

పంటలకు రిజిస్ట్రేషన్ చేయించాలి



మాట్లాడుతున్న అగ్రికల్చర్ ఏడీ మణి

ఓబులవారిపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేసిన పంటలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ మణి తెలిపారు. మంగళవారం ముక్కావారిపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు పండించే సమయంలో రైతులు అధికంగా ఎరువులు వినియోగిస్తున్నారని, అధికారులను సంప్రదిస్తే తగిన మోతాదును సూచిస్తారన్నారు. మందుల పిచికారికి డ్రోన్లను ఉపయోగించడం వల్ల తక్కువ ఖర్చు అవుతుందన్నారు. అనంతరం సమీపంలోని అరటి పంటను పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఏవో మల్లిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సమగ్ర అభివృద్ధికి సహకారం

పెనగలూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పార్టీలకతీతంగా పెనగలూరు మండల సమగ్ర అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందించి విజన్ 2047 స్వర్ణాంధ్ర సాధన కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సభాభవనంలో ఎంపీపీ కొండూరు సౌందర్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ముందుగా ఎంపీడీవో విజయరావు మండల అజెండాను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలను అభివృద్ధి చేసేందుకు పీ-4 విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కొండూరు విజయ్‌రెడ్డి, జడ్పీటీసీ యాపీ సుబ్బరాయుడు, తహసీల్దారు అమరేశ్వరి, సీడీపీవో విజయజ్యోతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శానిటేషన్‌పై డీఎల్పీవో ఆకస్మిక తనిఖీ

నందలూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపల్లె, పాటూరులో జరుగుతున్న శానిటేషన్ పనులను రాజంపేట డీఎల్పీవో మస్తాన్‌వలీ మంగళవారం ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని నందలూరు, నాగిరెడ్డిపల్లె, ఆడపూరు, పాటూరు, వైసీపల్లె గ్రామ పంచాయతీలు ఐవీఆర్ఎస్ శానిటేషన్‌కు ఎంపికైనట్లు తెలిపారు. పాటూరులోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఈవోపీఆర్డీ సునీల్‌కుమార్, పంచాయతీ సెక్రటరీ మమత, కాంట్రాక్టర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్య అభ్యసించాలి

గాలివీడు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఏఎస్‌డబ్ల్యూవో గంగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని నూలివీడు, గాలివీడులోని ఎస్సీ సాంఘీక సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, వసతి గృహాల్లో కూడా రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డెను రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న

రైల్వేకోడూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): అన్ని దానాలకంటే రక్తదానం మిన్న అని జిల్లా వైసీపీ యువజన అధ్యక్షుడు ఎలకచర్ల శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రైల్వేకోడూరులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో దాదాపు 50మంది యువకులు పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్‌బాబు, యువజన అధ్యక్షుడు దాడిశెట్టి సిద్దూరాయల్, నాయకులు మందల నాగేంద్ర, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ఆర్ జయంతి

పెనగలూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, ఎంపీపీ సౌందర్య, వైస్ ఎంపీపీ విజయ్‌రెడ్డి, వైసీపీ జిల్లా కార్యదర్శి డీసీవీ రెడ్డి, మండల ఇన్‌చార్జి కేతా చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె కరపత్రాలు విడుదల

చిట్వేలి, జూలై 8(ఆంధ్రజ్యోతి): సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ మేరకు మంగళవారం చిట్వేలి మండల పరిధిలోని వెంకటరాజుపల్లెలో ఉభయ రైతుసంఘం నాయకులతో కలిసి ధర్నా కరపత్రాలు విడుదల చేశారు. సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మలిశెట్టి రాహుల్, పందికాళ్ల మణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు హిందీ మెటీరియల్ పంపిణీ

పుల్లంపేట, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని బావికాడపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హిందీ ఉపాధ్యాయుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ మంగళవారం ఉచితంగా హిందీ మెటీరియల్ పంపిణీ చేశారు. మండలంలోని విద్యార్థులందరికీ ఈయన ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేస్తూ హిందీ పట్ల మక్కువ కల్పిస్తున్నారని ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటసుబ్బారెడ్డి అభినందించారు. పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థి మార్పు వల్లే ఓటమి

● టీడీపీ మండల పరిశీలకుడు రమేష్‌బాబు

సిద్దవటం, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి మార్పు వల్లే ఓటమి చెందినట్లు గుర్తించామని సిద్దవటం మండల టీడీపీ పరిశీలకుడు పులేల రమేష్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటంలో టీడీపీ నేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ జవహర్‌బాషా స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలో ఉన్నా కూడా సిద్దవటం మండలంలో సొమ్ము ఒకరిది.. సోకు మరొకరిది అన్నట్లుగా ఉందని, ఇక్కడ వైసీపీ ఆధిపత్యం చెలామణి చేస్తున్నట్లు కార్యకర్తలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. కార్యకర్తల అభిప్రాయాన్ని రాష్ట్ర అధినాయకత్వానికి తెలిపి త్వరలో నియోజకవర్గ ఇన్‌చార్జి అభ్యర్థిని ప్రకటించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శనివారపు మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి దశరథనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సయ్యద్ జవహర్‌బాషా, బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గోనెపల్లె చిన్నసిద్దయ్య, టీడీపీ మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యమే టీడీపీకి మహాబలం

సుండుపల్లె, జూలై8(ఆంధ్రజ్యోతి): ఐకమత్యమే టీడీపీకి కొండంత బలమని రాజంపేట నియోజకవర్గ పరిశీలకుడు భీమినేని చిట్టిబాబు తెలిపారు. మంగళవారం మండల కేంద్రానికి సమీపంలోని ఎంసీఆర్ కల్యాణ మండలంలో టీడీపీ సమస్థాగత ఎన్నికలపై కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందన్నారు. నియోజకవర్గంతో పాటు సుండుపల్లె మండలంలో టీడీపీ ఎంతో బలంగా ఉందనడానికి తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేశ్‌నాయుడు, మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డెప్ప, మండల ఎన్నికల పరిశీలకుడు త్యాగరాజు, రాష్ట్ర నాయకులు శివప్రసాద్‌నాయుడు, ఆనంద్‌నాయక్, శివకుమార్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, శివరాంనాయుడు పాల్గొన్నారు.

పనిచేసే వారినే నియమించాలి

వీరబల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): బాధ్యతాయుతంగా పనిచేసే వారికే తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీల్లో స్థానం కల్పించాలని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు చిట్టిబాబు అన్నారు. వీరబల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని మండి ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన టీడీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పనిసరిగా ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అనంతరం ఎన్నికల మండల అబ్జర్వర్ బోనమల ఖాదర్‌వలి మాట్లాడుతూ కమిటీలను ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, పార్టీ పరిశీలకుడు సాయి, మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బలిజలకు సముచిత స్థానం కల్పించాలి

రాజంపేట టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాజంపేట అసెంబ్లి నియోజకవర్గంలో బలిజలకు సముచిత స్థానం కల్పించాలని బలిజ, కాపు, జేఏసీ కన్వీనర్ కొత్తపల్లె మురళీమోహన్ తెలిపారు. మంగళవారం ఓ కల్యాణమండపంలో బలిజల కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో దాదాపు 40 సంవత్సరాల నుంచి బలిజలకు ప్రత్యేక స్థానం ఉందని, దశాబ్దకాలంగా బలిజల ప్రాధాన్యత తగ్గుతూ వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో టీడీపీకి వెన్నెముకగా ఉన్న బలిజ సామాజికవర్గం సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిపోతోందన్నారు. ఈక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకుని బలిజ నేతలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బండారు బాలయ్య, పలుకూరి దత్తాత్రేయ, రెడ్డయ్య, వెంకటరమణ, పోకల రెడ్డయ్య, సిద్దనాగయ్య, వెంకటయ్య, మోదుగుల నరసింహులు, రాజేంద్ర, రవి, నాగరాజ, వెంకటసుబ్బయ్య, మామిళ్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు స్పెషల్ పోలీసు బృందాలు

సిద్దవటం, జూలై 8(ఆంధ్రజ్యోతి): చోరీల నియంత్రణ కోసం రెండు స్పెషల్ పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని ఒంటిమిట్ట సీఐ బాబు తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ మాధవరం గ్రామంలో వరుసగా చోరీలు జరుగుతున్న నేపథ్యంలో కొంతమంది స్థానికంగా ఉన్న అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచామన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే గృహ నిర్వాహకులు ఇంటికి తాళాలు వేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి వెళ్లాలని, దీంతో ఆ గృహాలపై నిఘా పెడతామన్నారు. చోరీల నియంత్రణలో స్థానికుల సహకారం కూడా ఎంతో అవసరమని, అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం తెలపాలని సూచించారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

పెనగలూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని నలుగురు లబ్ధిదారులకు మంగళవారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రూ.22,49,560 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈటమాపురం గ్రామానికి చెందిన కేతు లక్ష్మీనరసమ్మకు రూ.1,48,058, పెనగలూరుకు చెందిన తాళ్ల సుబ్బరాయుడుకు రూ.20900, ఆయన భార్య తాళ్ల వెంకటలక్షుమ్మకు రూ.18వేలు, అలాగే సత్తుపల్లెకు చెందిన గంధంశెట్టి రాములమ్మకు రూ.62602 చెక్కులను లబ్ధిదారులకు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో పెనగలూరు క్లస్టర్ ఇన్‌చార్జి పి.రవికుమార్, దాసరి దామోదర్‌నాయుడు, లక్ష్మీనరసయ్య, రామయ్య, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

దాతల దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

సంబేపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): దాతల దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని నోబెల్ టీచర్స్ అసోషియేషన్ (ఎన్‌టీఏ) రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం గున్నికుంట్ల గ్రామ కస్పా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు కొండూరు మురళీమోహన్‌రాజు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్ పెన్నులు, పెన్సిళ్లు, క్రీడా సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 శ్రీనివాసులు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీజీకే రామచంద్రరాజు, మాజీ సర్పంచ్ సిద్దారెడ్డి, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న కొండూరు శ్రీనివాసరాజు, తదితరులు

సింగిల్‌విండోలకు త్రీమెన్ కమిటీల ఎంపిక

● జిల్లాలో 41 సొసైటీలకు పేర్ల ప్రతిపాదన ● 13 విండోలకు ప్రభుత్వం ఆమోదం ● ఉత్తర్వుల జారీ..పోటీ ఉన్న వాటిపై పరిశీలన

మదనపల్లె, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (సింగిల్ విండో)కు త్రీమెన్ కమిటీ జాబితాను ఆ శాఖాధికారులు ప్రభుత్వానికి పంపారు. జిల్లాలోని 41 సొసైటీలకుగాను ఈ జాబితాలో 13 విండోలకు ప్రభుత్వం ఆమోద ముద్ర వేస్తూ మంగళవారం జీవో ఆర్టీ నంబర్ 543 జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంపుతున్న ఈ జాబితా నాలుగోది అయినా, ఇది అనధికార జాబితా. రెండో విడత పంపిన జాబితా పదవీ కాలం జూన్ 20కి పూర్తికాగా, తర్వాత పంపిన మూడో జాబితా 40 రోజుల గడువు ఈ నెలాఖరుకు పూర్తి కానుంది. ఇప్పటి వరకూ ఆరేళ్ల నాన్ అఫిషియల్, అఫిషియల్ పీఏసీలకు ఆరేళ్ల పూర్తి కానున్న నేపథ్యంలో మూడోసారి పంపిన జాబితా 40 రోజులకే పరిమితం అయింది. ఇక నాలుగోసారి పంపిన జాబితాపై ప్రభుత్వం ప్రత్యేక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వంలో మూడువిడతలుగా అంటే ఆరు నెలల చొప్పున రెండుసార్లు, 40 రోజుల గడువుతో మూడోసారి కమిటీని పొడిగిస్తూ వచ్చింది. తాజాగా పంపిన జాబితాను చూస్తే.. గత వైసీపీ ప్రభుత్వంలోని అయిదేళ్ల తరహాలోనే సహకార ఎన్నికలకు వెళ్లకుండా రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తోంది. అంటే అధికారిక పర్సన్ ఇన్‌చార్జి కాకుండా, ముగ్గురు సభ్యులతో కూడిన నాన్‌అఫిషియల్ కమిటీనే ఎంపిక చేసింది.


తంబళ్లపల్లెలోని సింగిల్‌విండో కార్యాలయం

అన్నమయ్య జిల్లాలో 30 మండలాలుండగా మదనపల్లె, రాజంపేట సహకార డివిజన్లలో 41 సింగిల్ విండోలు ఉన్నాయి. అప్పటి ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల్లో 2013 నవంబరులో సహకార సొసైటీలకు ఎన్నికలు జరగ్గా, పాలకవర్గాలు కొలువుతీరాయి. 2018 నవంబరు నాటికి ఆయా పాలకవర్గాల గడువు పూర్తి కాగా.. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటి స్థానంలో ఆరునెలల వ్యవధితో నాన్ అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జి(పీఏసీ)ల పేరుతో రాజకీయ నిరుద్యోగులకు అవకాశం కల్పించింది. 2024 ఎన్నికల వరకూ నాన్ అఫిషియల్ పీఏసీ ఇన్‌చార్జీల పదవులు కొనసాగాయి. తర్వాత అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వైసీపీ హయాంలో నియమించిన త్రీమెన్ కమిటీలను తొలగించింది. రాజకీయాలకు అతీతంగా సహకారశాఖ ఉద్యోగిని అఫిషియల్ పీఏసీగా నియమించింది. ఇలా రెండు సార్లు ఏడాది పాటు వారు కొనసాగగా, మూడోసారి కూడా అదే కమిటీని కొనసాగించింది. అయితే యథాప్రకారం ఆరునెలల వ్యవధి కాకుండా 40 రోజులకే పరిమితం చేసింది. పాలకవర్గం లేకుండా నియమించే అఫిషియల్, నాన్ అఫిషియల్ కమిటీలను ఆరేళ్లకు మించి పొడిగించ కూడదని సహకార చట్టంలోని నిబంధనలు చెబుతున్నాయి. దీన్ని పరిగణలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం ఆ నిబంధనకు లోబడి 40 రోజులకే మూడో సారి కమిటీని పరిమితం చేసింది. అయితే ఈసారి నాన్‌అఫిషియల్ త్రీమెన్ కమిటీకి మొగ్గు చూపింది.

జిల్లాలోని మదనపల్లె, తంబళ్లపల్లె, పీలేరు, రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల నుంచి కూటమి ఎమ్మెల్యేలు, వైసీపీ అధికారంలో ఉన్న రాజంపేట, తంబళ్లపల్లెలో టీడీపీ ఇన్‌చార్జిల నుంచి ఆ శాఖ ఉన్నతాధికారులు జాబితా తెప్పించుకున్నారు. ఇలా రెండు నియోజకవర్గాల్లో ఆయా మండలాల వారీగా ఎంపిక చేసే జాబితా ఆలస్యం చేసినట్లు తెలిసింది. దీంతో ప్రభుత్వం చొరవ తీసుకోవడంతో ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సభ్యుల జాబితా ఇవ్వగా, సొసైటీ స్థాయిలో ఆ సభ్యులపై సీతఃవో విచారణ, వివరాలు తీసుకుని డివిజన్ స్థాయిలో డీఎల్‌సీవో, జిల్లాలో స్థాయిలో డీసీవో నుంచి సహకారశాఖ రాష్ట్ర కమిషనర్‌కు జాబితా పంపారు. ఈ నెలాఖరులోగా ఆ జాబితాకు ప్రభుత్వం ఆమోదం తెలపాల్సిఉండగా, రాష్ట్ర వ్యాప్తంగా 468 సొసైటీల్లో త్రీమెన్ కమిటీల నియామకాలకు ఆమోదం తెలుపుతూ ప్రభుత్వం జీవో ఆర్టీ నంబర్ 543 జారీ చేసింది. అన్నమయ్య జిల్లాలోని 30 మండలాల్లో 41 సింగిల్ విండోలు ఉండగా, మొదటి విడతగా 13 సొసైటీలకు కమిటీలను ప్రకటించింది. అలాగే చిత్తూరు జిల్లాలో ఏడు, తిరుపతి జిల్లాలో మూడు, వైఎస్ఆర్ కడప జిల్లాలో తొమ్మిది సొసైటీలకు కమిటీలను ప్రకటించింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక, అఫిషియల్ కమిటీనే నియమించింది. ఈ మధ్యలో ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు..ఆయా మండలాల్లోని కూటమి పార్టీల ఆశావహులకు సింగిల్ విండో ఛైర్మన్‌గా అవకాశం ఇస్తామని హామీ ఇచ్చారు.

కానీ ఏడాదికాలం అధికారిక పీఏసీ ఉండటంతో అప్పటికీ, ఇప్పటికీ ఆయా మండలాల్లోని అభ్యర్థుల జాబితా మారినట్లు చెబుతున్నారు. తాజాగా ఆయా శాసనసభ్యులు ప్రభుత్వానికి పంపిన జాబితాలకు ఆమోదం లభించింది. అయితే ఒకే సొసైటీకి ఇద్దరు ముగ్గురు పోటీ ఉన్న, గ్రూపు రాజకీయాలున్న నియోజకవర్గాల్లోని మండలాల్లో ఈ ఎంపిక వాయిదా పడినట్లు చెబుతున్నారు. పోటీ అధికంగా ఉన్న స్థానాలకు సంబంధించిన జాబితాలు ఇంకా పంపనట్లు తెలిసింది. నిబంధనల ప్రకారం ఈ నెలాఖరులోగా మిగిలిన విండోలకు కూడా కమిటీని ప్రకటించే విషయంపై ఆశాఖ అధికారులు.. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులతో సంప్రదింపులు జరుపుతున్నారు.


నిమ్మనపల్లె సహకార సొసైటీ కార్యాలయం

13 సింగిల్ విండోల పాలకవర్గాల జాబితా..

కలికిరి: పీలేరు నియోజకవర్గంలోని పీలేరు సొసైటీకి ఛైర్మన్‌గా వై.రెడ్డెప్ప రెడ్డి, డైరెక్టర్లుగా ఎ.పుల్లయ్య, ఎస్.అమానుల్లాల, కలికిరి సింగిల్ విండో ఛైర్మన్‌గా నల్లారి చంద్రకుమార్ రెడ్డి, డైరెక్టర్లుగా జె.సుబ్బయ్య, ఎస్.అల్లాబక్ష, గుర్రంకొండకు ఛైర్మన్‌గా ఎం.ఎల్.ఎన్. మూర్తిరావు, డైరెక్టర్లుగా ఎంఎస్ సలార్ సాహెబ్, ఎన్.సత్యనారాయణ రెడ్డి, కలకడకు ఎం.వెంకట్రమణ నాయుడు ఛైర్మన్‌గా, ఎం.వెంకట్రమణ, బి.గిరిజమ్మ డైరెక్టర్లుగా, కేవీపల్లెకు ఎస్.సురేష్‌కుమార్ రెడ్డి ఛైర్మన్‌గా కె.వెంకట్రమణ, డి.నారాయణ నాయుడు డైరెక్టర్లుగా, వాయల్పాడు సొసైటీకి కె.కృష్ణా రెడ్డి ఛైర్మన్‌గా, పి.మొహిద్దీన్ ఆలీఖాన్, ఎ.మధు డైరెక్టర్లుగా నియమితులయ్యారు. కోడూరు నియోజకవర్గంలోని వీవీఆర్ కంద్రిగ సొసైటీకి ఛైర్మన్‌గా డి.కృష్ణంరాజు, డైరెక్టరుగా సి.వెంకట్రామయ్య, ఎం.నరసింహులు, ఆర్ఆర్ పురం సొసైటీకి తిమ్మిసెట్టి సుబ్రమణ్యం ఛైర్మన్‌గా, బి.చంద్రయ్య, కె.మునీంద్ర డైరెక్టర్లుగా, చిట్వేలుకు మద్దిన సుమిత్ర ఛైర్‌పర్సన్‌గా, గూడూరు నాగరాజ, మురగాని వెంకట్రమణ డైరెక్టర్లుగా నియామకాలు పొందారు. రాయచోటి నియోజకవర్గంలోని రామాపురం మండలం సరస్వతిపల్లె సొసైటీకి గాలివీటి సురేంద్ర రెడ్డి ఛైర్మన్‌గా, పి.నాగేంద్ర, పి.నాగరాజ డైరెక్టర్లుగా, లక్కిరెడ్డిపల్లె మండలంలోని మద్దిరేవుల సొసైటీకి బత్తిన దేవేంద్ర రెడ్డి ఛైర్మన్‌గా జి.రెడ్డెయ్య, వి.బాబాఫక్రుద్దీన్ డైరెక్టర్లుగా, రామాపురం మండలంలోని కొలిమివాండ్లపల్లె సొసైటీకి అయోధ్యపురం భాస్కర్ రెడ్డి ఛైర్మన్‌గా, ఎన్.సహదేవ రెడ్డి, సి.చంద్రశేఖర్, డైరెక్టర్లుగా, గాలివీడు మండలంలోని నూలివీడు ప్యాక్స్‌కు పేరం ప్రభాకర్ రెడ్డి చైర్మన్‌గా, పి.మిట్టేనాయక్, బి.లోకేశ్వర డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

డిజిటల్ ఎంసీపీలు పూర్తి చేయాలి


వెలుగు ఏపీఎంలకు సూచనలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ

మదనపల్లె టౌన్, జూలై 8 (ఆంధ్ర జ్యోతి): స్వయం సహాయక సంఘాల డిజిటల్ ఎంసీపీలు పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ సూచించారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాయలంలో నిర్వహించిన జేఎంఎల్‌బీసీ సమావేశంలో పీడీ మాట్లాడుతూ 2025-26కు గ్రామాల్లో మహిళా సంఘాల డిజిటల్ ఎంసీపీలు పూర్తి చేసే విధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. బ్యాంకు లింకేజి, స్త్రీనిధి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సంఘ సభ్యులకు జీవనోపాధి కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. సభ్యుల నుంచి రుణాల రికవరీ సమయానికి పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో ఏపీఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ సీసీలతో సమావేశం నిర్వహించి ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బీపీఎం లక్ష్మీప్రసాదరెడ్డి, బ్యాంకు లింకేజి బీపీఎం, క్లస్టర్‌లోని అన్ని మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న హౌసింగ్ ఈఈ రమేష్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో గృహనిర్మాణ పనులను తక్షణం పూర్తి చేసేందుకు కృషి చేయాలని హౌసింగ్ ఈఈ రమేష్‌రెడ్డి తమ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం డీఈ వెంకటరెడ్డి, ఇన్‌చార్జ్ ఏఈ శ్రీకాంత్‌తో కలసి మండలంలోని కందుకూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లా డారు. గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన గృహాలకు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసిందని, లబ్ధిదారులు దీనిని దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. శ్రావణమాసంలో గృహ ప్రవేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అందుకే నిర్మాణాలను పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు


పశుగ్రాసం పెంపుపై రైతులకు వివరిస్తున్న గుణశేఖర్ పిళ్లై

నందలూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఆధునిక పద్ధతులతో వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. నందలూరు మండలం పాటూరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాల్లో ఆయన పశుగ్రాసాల్లో రకాలు ప్రాముఖ్యత, సాగులో మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఉపసంచాలకులు డాక్టర్ విజయ భాస్కర్‌రావు, రాజంపేట సహాయ సంచాలకులు డాక్టర్ ప్రతాప్, డాక్టర్ లోకేష్, నందలూరు పశువైద్యులు ఈశ్వర్‌ప్రసాద్, డాక్టర్ మాధవీలత, జేవీవోలు సుగుణ, గంగులయ్య, వీఏ సుదర్శన్‌రెడ్డి, ఏహెచ్‌ఏ జాహ్నవి, శ్రీనాథ్, సుస్మిత, శివరాం, గులాబ్‌జాన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి..

రైల్వేకోడూరు రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని గంధంవాడ్లపల్లి సమీపంలో మంగళవారం ఉదయం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. రైల్వేకోడూరు ఎస్‌ఐ లక్ష్మీప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు చిట్వేల్ మండలం మల్లెంవారిపల్లెకు చెందిన కేనేటి పెంచలయ్య(45) కోడూరు పట్టణంలో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఆయన చిట్వేలుకు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. మృత దేహాన్ని కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

హార్డ్‌వేర్ దుకాణంలో అగ్నిప్రమాదం

● రూ. 30 లక్షలు నష్టం ● ఆందోళనతో యజమాని ఆస్పత్రి పాలు


మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రైల్వేకోడూరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారిలో ఉన్న వెంకటరమణ హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్ దుకా ణంలో మంగళవారం తెల్లవారు జాము న మంటలు చెలరేగి రూ. 30 లక్షలు నష్టం వాటిల్లినట్లు యజమాని చెన్నం శెట్టి వెంకటరమణ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి దు కాణం కట్టేసి ఇంటికి వెళ్లిపోయారు. తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కార ణంగా మంటలు భారీ ఎత్తున మంట లు చెలరేగడం గమనించిన చుట్టుపక్కల వారు దుకాణ యజమానికి స మాచారం అందించారు. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న యజమాని దుకాణం కాలిపోతున్న దృశ్యాన్ని చూసి ఆందోళనకు గురై ఆస్పత్రి పాలయ్యాడు. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మంటలు పక్క దుకాణాలకు అంటుకోకుండా చర్యలు తీసుకున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

కురబలకోట, జూలై 8(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ నెల 5న కురబలకోట రైల్వే గేటు సమీపంలో బొలెరో -ద్విచక్ర వాహనం ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు గాయపడిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పెద్దమండ్యం మండలం ముసలికుంట పంచాయతీ దట్టేనాయక్ తాండాకు చెందిన బాలాజీ నాయక్ (30) తిరుపతి రమాదేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపా. అలాగే అంగళ్లుకు చెందిన గణేష్, నాగవేణి దంపతుల కుమారుడు రెడ్డెప్పచారి(21) ఈ నెల 4న ఇంట్లో సిగరెట్ తాగుతుండగా తల్లిదండ్రులు చూసి మందలించడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతను కూడా తిరుపతి రుయాలో చికిత్స పొంతుతూ మృతి చెందాడు.

గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని ఫిర్యాదు

రైల్వేకోడూరు రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తులు తనపై దాడి చేశారని శెట్టిగుంట గ్రామానికి చెందిన షేక్ హాజీబాషా మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు బాలపల్లిలోని తన నివాసంలో నిద్రిస్తుండగా గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు చొక్కా పట్టుకుని వాహనంలోకి బలవంతంగా ఎక్కించి దాడి చేశారని తెలిపారు. అనంతరం శెట్టి గుంట వద్ద ఉన్న మర్రిచెట్టు వద్ద వదిలేసి వెళ్లిపోయినట్లు బాధితుడు తెలిపారు. ఈ సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

గణపతి విగ్రహం ధ్వంసంపై కేసు నమోదు

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గుండ్లూరులో గ్రామంలో అతి పురాతనమైన వినాయకుడి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనపై ఎట్టకేలకు మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విగ్రహాన్ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడానికి ప్రయత్నించడంపై సోమవారం స్థానికులు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించారు. ఈ విషయంపై మంగళవారం ఆంధ్రజ్యోతిలో సమగ్ర కథనం ప్రచురితమైంది. కలికిరి పోలీసు ఇన్‌స్పెక్టరు రెడ్డిశేఖర్ రెడ్డి సెలవులో వెళ్లడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఏఎస్‌ఐ జోసెఫ్ మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

'సూర్యఘర్' అమలుకు బ్యాంకులు సహకరించాలి

● కలెక్టర్ చామకూరి శ్రీధర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం అమలుకు బ్యాంకులు సహకరించాలని, జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక క్యాంపుల ద్వారా జన్‌ధన్ యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్ని బ్యాంకుల అధికారులను, జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధ్యక్షతన లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రత్యేక జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో జూలై 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జరగబోయే ఆర్థిక ప్రచార కార్యక్రమాలను జిల్లా పంచాయతీ శాఖ అధికారితో సమన్వయం చేసుకొని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక క్యాంపుల ద్వారా ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలు ప్రజలందరికీ తెలియజేసేలా చర్యలు తీసుకొని ఆర్థిక సమ్మిళితత్వాన్ని సాధించాలన్నారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకంలో తెరచిన, వాడుకలో లేని అకౌంట్లను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు కోసం పంటల బీమా, ఎన్‌హెచ్‌జీ రుణాలు, ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పై అవగాహన కల్పించాలన్నారు. పంటల బీమా పథకాలను రైతులందరూ వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కోటిరెడ్డి స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సుశాంత్ కుమార్, ఏపీజీబీ విజయవిహారి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రమా.. చెత్త కుప్పా? : డీపీవో


డంపింగ్ యార్డులో అధికారులతో మాట్లాడుతున్న డీపీవో రాధమ్మ

సుండుపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): రహదారులపై చెత్త కుప్పలుకుప్పలుగా దర్శనమిస్తోంది, పంచాయతీ సెక్రటరీలు, కార్మికులు ఉన్నారా లేదా అని డీపీవో రాధమ్మ అధికారులను ప్రశ్నించారు. మంగళవారం సుండుపల్లెకు సమీపంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ నిల్వ ఉంచడం, నిప్పు పెట్టడం ప్రమాదకరమన్నారు. పందుల బెడద అధికంగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో పందులు పెంచుతున్న వారికి నోటీసులు ఇచ్చి మూడు రోజుల్లో మండల కేంద్రం నుంచి పందులను బయటకి తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 23 మంది పంచాయతీ సహాయకులున్నా మండల కేంద్రంలో చెత్త కుప్పలు దర్శనం ఇవ్వడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారికి ఇరువైపులా ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేసుకున్న అంగళ్లను తొలగించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. మురుగు కాలువలు శుభ్రం చేయకపోతే దోమలు అధికమయ్యే ప్రమాదం ఉందన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీల సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు.

పారిశుధ్యంపైన ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీశ్, జనసేన సీనియర్ నాయకులు రామశ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు సుబ్బరామరాజు, ఈవోపీఆర్‌డీ సురేశ్‌బాబు, పంచాయతీ కార్యదర్శి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 36 అమలు చేయాలని అర్ధనగ్న ప్రదర్శన


అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

రాయచోటిటౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో 36 అమలు చేయాలంటూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు అక్బర్, శంకరయ్య ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. పని గంటలు పెంచి కేవలం రూ.15 వేల వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ కార్మికులకు కూడా పారిశుధ్య కార్మికులతో సమానంగా రూ.21 వేల వేతనం ఇవ్వాలని, వయో పరిమితిని 62 సంవత్సరాలకు పెంచి పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సంక్షేమ పథకాలు కార్మికులందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని, రక్షణ పరికరాలతో పాటు, నాణ్యమైన పనిముట్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల ధర్నాకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బీవీ రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ కార్మికులు దేవా, రమేశ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, మౌనిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనలో ఆశ కార్యకర్తల పాత్ర కీలకం

● డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మినరసయ్య


సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మినరసయ్య

రాయచోటిటౌన్, జూలై8(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యశాఖలో ముఖ్యమైన సూచికల లక్ష్యసాధనలో ఆశ కార్యకర్తల పాత్ర కీలకమైనదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీవో హోంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాలుగు పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రక్తహీనతను ఎలా అధిగమించాలి, కుటుంబ నియంత్రణ పద్ధతులు, ఈ ఆశ యాప్ నిర్వహించడంపై అవగాహన కల్పించారు. గత నెలలో నిర్వహించిన మలేరియా వ్యతిరేక మాసోత్సవాలు, సికిల్ సెల్ అనీమియా డే, మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈనెల డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం నిర్వహించాలని, ఆశ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి ప్రగతిని సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రియాజ్ బేగ్, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, యూపీహెచ్‌సీల వైద్యులు, డీఎంవో రామ చంద్రారెడ్డి, డిప్యూటీ హెచ్‌ఈవో బలరామరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

● రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్


జనసేనపార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన నాయకులు

చిట్వేలి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రైల్వే కోడూరు నియోజక వర్గ అభి వృద్ధే తన ధ్యేయమని, కోడూరును అన్నివిధాల అభివృద్ధి చేయ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. మంగళవారం చిట్వేలి జనసేనపార్టీ కార్యాలయంలో ఆయన విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విమర్శలకు ఆయన స్పందిస్తూ గత పాలనలో నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేశారని ఆరోపించారు. వేదిక ఏర్పాటు చేస్తే ఎవరి కాలంలో అభివృద్ధి జరిగిందో మాట్లాడుకుందామని సవాల్ విసిరారు. రోడ్లు, పాఠశాలలు, పెన్షన్లు వంటి అభివృద్ధి కార్య క్రమాల్లో ముందుకు దూసుకు పోతున్నామన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గా నికి ఏమి చేశారో ప్రజలకు వివ రించాలన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్లలో మాజీ ఎమ్మెల్యే పంచాయతీరాజ్ నిధులు తెప్పించింది కేవలం రూ.12 కోట్లు మాత్రమేనని, ఇప్పటికి అరవ శ్రీధర్ తెచ్చిన నిధులు రూ.32 కోట్లు అని ఎద్దేవా చేశారు. జనసేన మండల నాయకుడు మాదాసు నరసింహ, జోగినేని మణి మాట్లాడుతూ అరవ శ్రీధర్‌ను విమర్శించే స్థాయి సొంత ఊరికే బ్రిడ్జి కట్టుకోలేని మాజీ ఎమ్మెల్యేకు లేదన్నారు. కార్యక్రమంలో తుపాకుల పెంచలయ్య, రియాజ్, సుధీర్‌రెడ్డి, శివశంకర్, మాదాసు శివ, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి'


బైకు ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు

రాజంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా ఈనెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతంచేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపల్ కార్యా లయం నుంచి పాతబస్టాండు వరకు బైకు ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీహరి మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాపాడాలని, కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండు చేశారు. కార్మికులపై పనిభారం తగ్గించి, లేబర్‌కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు.

శేషవాహనంపై సిద్దేశ్వరస్వామి


శేషవాహనంపై ఊరేగుతున్న సిద్దేశ్వరస్వామి

రాజంపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తాళ్లపాకలోని చెన్నకేశవ, సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం సిద్దేశర్వస్వామి శేషవాహనంపై దర్శనమిచ్చారు. చెన్న కేశవ స్వామిని పల్లకీపై ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్దఎత్తున కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వలపు వల.. చిక్కితే విలవిల

న్యూడ్ వీడియోస్‌తో రెచ్చగొడతారు
మాయలో పడితే మీ ఖాతాలో డబ్బులు ఖాళీనే..

కడప క్రైం, జూలై 8 (ఆంధ్రజ్యోతి) : మగాడి వీక్‌నెస్సే వారికి ఆయుధం. తియ్యటి మాటలతో పలకరిస్తారు. ఆపై న్యూడ్ వీడియోలతో రెచ్చగొడతారు. వీరి మాయలో పడితే మాత్రం మీ ఖాతాలోని డబ్బులను ఖాళీ చేసేస్తారు. సైబర్ నేరగాళ్ల మేట్రిమోని, ఫ్రెండ్ యాప్, వివాహాలకు సంబంధించిన వచ్చే వెబ్‌సైట్‌లను కొంత మంది నమ్మి క్లిక్ చేయడంతో పాటు వ్యక్తిగత వివరాలు వారికి చెప్పడంతో వారు మొదట వీడియో కాల్స్ చేస్తారు. అలా ఒకరికొకరు బాగా మాట్లాడిన తరువాత ఇరువురు దుస్తులు లేకుండా మాట్లాడుకునేలా చేస్తారు. కట్ చేస్తే.. ఆపై వరుసగా సైబర్ నేరగాళ్ల నుంచి కాల్స్ వస్తూ వీరి ఫొటోలు మార్ఫింగ్‌లతో మన మొబైల్‌లోని కాంటాక్ట్ నెంబర్లకు పోస్టింగులు పెడతామని.. సోషల్ మీడియాలో వీడియోస్ వైరల్ చేస్తామంటూ బ్లాక్‌మెయిల్‌కు దిగి అందిన కాడికి డబ్బులు దోచుకుంటున్నారు.

రిటైర్డ్ ఉద్యోగులు, విద్యావంతులే టార్గెట్

ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని యాప్స్ డౌన్‌లోడ్ చేసుకున్నవారికి సైబర్ నేరగాళ్ల వల వేస్తారు. మెసేజ్‌లు, ఈమెయిల్స్ పంపుతారు. ఫోనులో హాయ్ అంటూ అమ్మాయిలు పలుకరిస్తారు. మీతో మాట్లాడాలంటూ మాటలు కలుపుతారు. చాట్ చేస్తారు.. తరువాత ఆ మొబైల్‌ను హ్యాక్ చేస్తారు. ఫేస్‌బుక్ కానీ, వాట్సప్ లలో కానీ అశ్లీలంగా ఉన్న ఫొటోలు పంపుతారు. ఇక అప్పటి నుంచి ఆ ఫోటోలను మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడుతూ వస్తారు. వీడియోలు బయటికి వస్తే ఎక్కడ తమ పరువు పోతుం దేమోనని భయంతో వారు అడిగిన మొత్తం చాలా మంది చెల్లించుకుంటున్నారు. ఇలా మోసపోయేవాళ్లను మరింత బెదిరిస్తారు. దీంతో చేసేది లేక కొందరు అప్పులు చేసి మరీ వీరికి డబ్బులు ఇచ్చే పరిస్థితి. ముఖ్యంగా ఫేక్ వెబ్‌సైట్‌లు డౌన్‌లోడ్ చేయడం ఎంత ప్రమాదకరమో అనే విషయం సెల్ ఫోను వాడే ప్రతి ఒక్కరూ తెలుసుకుంటేనే మంచిది. ముఖ్యంగా పెళ్లి సంబంధాల కోసం సోషల్ మీడియాను ఆశ్రయిం చేవారి పట్ల సైబర్ నేరగాళ్ల నిఘా ఉంటుంది. అజాగ్రత్తగా ఉంటే డబ్బులు పోవడంతో పాటు మన పరువు ప్రతిష్ఠలు సైతం పోవాల్సిందే.

వీడియో కాల్స్ వస్తే...

తెలియని నెంబర్ల నుంచి మనకు వీడియో కాల్స్ వస్తున్నట్లయితే.. ఫోను ఎత్తిన వెంటనే మన ముఖం చూపించకుండా వారిని గమ నించాలి. మన ఫేస్ చూపించినట్లయితే మన ఫొటోలు, డేటాను సేకరించి.. ఆ ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడ తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు దోచుకుంటారు.



జిల్లాలో ఇటీవల మోసపోయిన బాధితులు

జిల్లా వ్యాప్తంగా ఈ ఐదు నెలల్లోనే ఇలాంటి ఫిర్యాదులు దాదాపు పది వర కు పోలీసులకు అందాయి. దాదాపు రూ.70 లక్షల నుంచి రూ.80 లక్షల మేర బాధితులు పోగొట్టుకున్నట్లు తెలుస్తుంది.

- ప్రొద్దుటూరుకు చెందిన ఓ రిటైర్డ్ ఉద్యోగి మ్యాట్రిమోని వెబ్‌సైట్‌లో యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారు. అంతలోనే ఓ మహిళ ఆయనకు వీడియో కాల్ ద్వారా ఫోను చేసింది. ఫోను ఎత్తిన తరువాత అతని ఫోటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతా మంటూ బెదిరింపులకు పాల్పడి దాదాపు రూ.4లక్షలు గుంజేశారు.
- కడపకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఓ వెబ్‌సైట్‌లోకి వెళ్లి యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ఆ ఉద్యోగికి ఒక వీడియో కాల్ రావడంతో స్పందించిన అతన్ని తరువాత బ్లాక్‌మెయిల్ చేయడంతో రూ.3.50 లక్షలు సైబర్ నేరగాళ్లకు చెల్లించాల్సి వచ్చింది.
- కమలాపురానికి చెందిన ఓ వ్యక్తికి సైబర్ నేరగాళ్ల ఫోను చేసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతుండడంతో దాదాపు రూ.60వేలు వరకు పోగొట్టుకున్నారు. వీరు మార్ఫింగ్ ఫోటోల కారణంగా సైబర్ నేరగాళ్ల బెదిరిస్తే వారి మాటలకు బెదిరిపోయి అడిగినంత డబ్బులు ఇచ్చేస్తున్నారు. వీరి దగ్గర లేకపోయినా మరీ అప్పు తెచ్చి కడుతున్నారు. ఇలా కడుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్ల వీరిని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతూనే ఉంటారు. చివరికి సైబర్ నేరగాళ్ల బ్లాక్‌మెయిల్ తట్టుకోలేక పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి అన్‌నౌన్ నెంబరు నుంచి వీడియోకాల్స్ చేస్తే అప్రమత్తంగా ఉండ డంతో పాటు అదే సమయంలో సంబంధిత పోలీసులకు సమా చారం అందిస్తే... చాలా వరకు ఇలాంటి నేరాలు జరగకుండా చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

భారీ స్కోరు దిశగా కడప జట్టు



ప్రణీల్‌రెడ్డి, సుదర్శన్, రోహిత్‌వర్మ, సాయిగణేశ్

కడప స్పోర్ట్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్ 19 మెన్స్ మూడురోజుల క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా మంగళవారం స్థానిక రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప- అనంతపురం జట్లమధ్య మ్యాచ్ జరిగింది. ఇందులో టాస్ నెగ్గిన కడప జట్టు తొలి ఇన్నింగ్స్‌కు బ్యాటింగ్ ఎంచుకుని మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 88.4 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 461 పరుగులు భారీ స్కోరు సాధించింది. ఇందులో ఆర్.ప్రణీల్‌కుమార్‌రెడ్డి 108 (138 బంతులు), అలాగే టి.సుదర్శన్ 114 పరుగులు (109 బంతులు), రోహిత్‌వర్మ 85 పరుగులు, ఆర్థిత్ రెడ్డి 70 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో నిలిచి జట్టు భారీ స్కోరుకు బాటలు వేశారు. బౌలింగ్ విభాగంలో అనంతపురం జట్టు బౌలర్లు నవదీప్, వీరారెడ్డి చెరీ మూడు వికెట్లు తీశారు.

కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు-చిత్తూరు జట్లమధ్య మరో మ్యాచ్ మంగళవారం జరిగింది. ఇందులో టాస్ నెగ్గిన కర్నూలు జట్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగి 77.4 ఓవర్లలో 282 పరు గులకు ఆలౌట్ అయింది. ఇందులో సాయి గణేశ్ 98 పరుగులు, భార్గవ్ 54 పరుగులు సాధించారు. బౌలింగ్ విభాగంలో చిత్తూరు జట్టు బౌలర్లు సాయి చరణ్ 4 వికెట్లు, కశ్యప్‌గని 2 వికెట్లు, సిరాజ్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంత రం బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు మొదటిరోజు ఆట ముగిసే సమ యానికి నాలుగు ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 11 పరుగులు సాధించింది.

సింహాద్రిపురం, జమ్మలమడుగు మార్కెట్ కమిటీ పాలకవర్గాల నియామకం

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రెండు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పులివెందుల నియోజకవర్గంలోని సింహాద్రి పురం ఏఎంసీకి హోదా రీత్యా ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గౌరవాధ్యక్షులుగా, చైర్మన్‌గా బండి సూరారెడ్డి, వైస్ చైర్మన్‌గా వి.ఓబులేశును, 13 మంది సభ్యులను నియమించారు. వీరు కాకుండా అంకాలమ్మ గూడూరు సింగిల్ విండ్ పర్సన్ ఇన్‌చార్జి, పశుసంవర్ధక శాఖ సింహాద్రిపురం ఏడీని, సింహాద్రిపురం సర్పంచును, మార్కెటింగ్ శాఖ జిల్లా డీఏటీని కూడా నామినేట్ చేశారు. ఇక జమ్మలమడుగు మార్కెట్ కమిటీకి గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, చైర్మన్‌గా సింగంరెడ్డి నాగేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్‌గా తుమ్మలూరు మల్లికార్జునను నియమించారు. సభ్యులుగా 12 మందిని నియమించా రు. ప్రొద్దుటూరు సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జిని, ప్రొద్దుటూరు వ్యవసాయ శాఖ ఏడీని, జమ్మలమడుగు నగరపంచాయతీ ప్రత్యేక అధికారిని, జిల్లా మార్కెటింగ్ శాఖ డీఏటీని నియమించారు. ఈ మేరకు వ్యవసాయ, సహకార శాఖ ఎక్-అఫిషియో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

పూల విక్రయ హక్కు బహిరంగ వేలం వాయిదా

చక్రాయపేట, జూలై 8 (ఆంధ్రజ్యోతి): గండి క్షేత్రంలో జరగనున్న శ్రావణ మాస ఉత్సవాల సందర్భంగా మంగళవారం పలు వాటికి అధికారులు బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లు నిర్వహించారు. వీటిలో పూల విక్రయం, షాపింగ్ కాంప్లెక్స్, ప్రత్యేక పుష్పాలంకరణ హక్కునకు సంబంధించి బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లు వాయిదా చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ వెంకట సుబ్బయ్య తెలిపారు. వీటికి 16వ తేదీ ఇ-టెండర్/సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యుత్ దీపాలంకరణ కోసం సీల్డ్ టెండర్ బాక్స్ తెరువగా మూడు కొటేషన్లు వచ్చాయన్నారు. అందులో మణికంఠరెడ్డి రూ.2,77,650కు మిగిలిన ఇద్దరి కంటే తక్కువ మొత్తంకు కోట్ చేయడం జరిగిందన్నారు. అలాగే పందిర్లు, బారికేడ్స్ ఏర్పాటుకు సంబంధించి మూడు కొటేషన్లు రాగా డి.జగదీశ్వర్‌రెడ్డి మిగిలిన ఇద్దరి కంటే తక్కువ మొత్తానికి కోడ్ చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ అధికారి కార్యాలయ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, చైర్మన్ కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీ నెరవేరుస్తున్న చంద్రబాబు : మంత్రి సవిత

చెన్నూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సందర్భంగా చంద్రబాబు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చెన్నూరు బెస్త కాలనీలో ఆమె ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కాలనీలోని మత్స్యకారులు వారికి స్వాగతం పలికి చేపలను బహూకరించడంతో సంతోషం వ్యక్తం చేసి వాటిని ప్రదర్శించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టడం తప్ప చేసిందేమీ లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చెన్నూరు మండలంలో రూ.10కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కేసీ కెనాల్‌లో నీరు సక్రమంగా పారేలా పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. ఎమ్మెల్యే చైతన్యరెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో ఊరూరుకి ఎంతో చేశామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రతి గ్రామంలో సమస్యలు తీర్చి ప్రజల్లోకి వెళతామన్నారు. గత ప్రభుత్వం ఉన్న కంపెనీలను పారిపోయేలా చేస్తే చంద్రబాబు పాలనలో వెళ్లిపోయిన కంపెనీలను రప్పించడంతో పాటు కొత్త కంపెనీలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యే ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బెస్తకార సాధికార కమిటీ సభ్యుడు మల్లె చిన్నసుబ్బయ్య మత్స్యకారుల సమస్యలపై మంత్రికి విన్నవించారు. వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. బీసీ నేత గుగ్గిళ్ల చాణక్య చేనేతల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చారు. కొండపేట మాజీ సర్పంచ్ మన్యం మోహన్‌రెడ్డి పాఠశాల స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, వైస్‌చైర్మన్ ఆకుల చలపతి, టీడీపీ నేతలు పాలగిరి పెద్దసుబ్బారెడ్డి, ఆవుల పవన్ కుమార్‌రెడ్డి, ఆకుల ప్రసాద్‌బాబు, వేల్పుల సుబ్రహ్మణ్యం, వెంకట సుబ్బారెడ్డి, బడి గింజల మురళి, గుగ్గిళ్ల చాణుక్య, మాజీ సర్పంచ్ శ్రీలక్ష్మి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



చెన్నూరు బెస్తకాలనీలో మత్స్యకారులు బహూకరించిన చేపలను చూపుతున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే చైతన్యరెడ్డి

నేడు క్రీడా పాఠశాల జిల్లా స్థాయి ఎంపికలు

కడప స్పోర్ట్స్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): నగర రిమ్స్ సమీపంలో గల వైయస్ఆర్ క్రీడా పాఠశాలలో 4, 5, తరగతుల ప్రవేశానికి ఈనెల 9, 11, తేదీలలో జిల్లాస్థాయి ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి వెల్లడించారు. 9వ తేదీ బుధవారం 4వ తరగతి ప్రవేశానికి, 11వ తేదీ శుక్రవారం 5వ తరగతి ప్రవేశానికై జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డీఎస్‌డిఓ) స్టేడియంలో జరుగనున్నాయన్నారు. ఎంపికలకు హాజరయ్యే ఔత్సాహికులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు సెట్స్ జిరాక్స్, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలన్నారు. ప్రాథమికస్థాయి వైద్య పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే జిల్లా స్థాయి ఎంపికలలో పాల్గొనేందుకు అర్హులన్నారు.

శాసన నైపుణ్యం పెంపొందించుకోవాలి

● సీనియర్ సివిల్ జడ్జి బాబాపక్రుద్దీన్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబాపక్రుద్దీన్

కడప రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): న్యాయసేవాధికార సంస్థ పరిధిలో పనిచేసే లీగల్, ప్యానల్ అడ్వకేట్స్ శాసన పరిజ్ఞానంపై నైపుణ్యాన్ని పెంపొందించుకుని తద్వారా న్యాయ విషయాలను ప్రజలకు పరిచయం చేసి సమాజాభివృద్ధికి పాటుపడాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబాపక్రుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయసేవా సదన్‌లో ప్యానల్ అడ్వకేట్స్‌కు శాసన నైపుణ్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయ విషయాలను ప్రజా న్యాయపీఠం ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. న్యాయ వ్యవస్థ, చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వలన ప్రజల అభివృద్ధితో పాటు, సమాజ శ్రేయసుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. అలాగే నల్సా పథకాలపై న్యాయసేవల సభ్యులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాలలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయసేవల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు



గంజాయి విక్రయదారుల అరెస్టు చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

ప్రొద్దుటూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ డీమార్ట్ సర్కిల్లో ఆరుగురు గంజాయి విక్రయదారులను మంగళవారం అరెస్టు చేసిన ట్లు ఎక్సైజ్ సీఐ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. వీరి వద్ద నుంచి 2400 గ్రాముల గంజాయితో పాటు ఒక టూవీలర్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కె.నాగేంద్ర, పి.బాబు, డి.గురుతేజరెడ్డి, బి.మోహన్, లాల్‌నాయక్, జగ దీష్ చదువులు మధ్యలో ఆపేసి చెడు స్నేహాల ప్రభావంతో గంజాయి తాగడం, అమ్మకాలు చేయడానికి అలవాటు పడి నట్లు తెలిపారు. ప్రొద్దుటూరులో పలు కాలేజీలో చదివే విద్యార్థులే లక్ష్యంగా చేసుకొని గంజాయిని పొట్లాల రూపంలో విక్రయాలు సాగించేవారని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసు దాడులు

జమ్మలమడుగు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ఈడిగపేట బుర్జు సమీపంలో మంగళవారం వ్యభిచార గృహంపై పోలీసులు దాడులు నిర్వహించారు. రాబడిన సమాచారం మేరకు ఎస్ఐలు హైమావతి, రామకృష్ణ, పోలీసులతో కలిసి దాడులు నిర్వహించినట్లు అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. వ్యభిచార గృహంపై దాడి చేసి ఆ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళతోపాటు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన వారిని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలో, గ్రామాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అలాగే పట్టణంలో ఎవరైనా మహిళలను ఇబ్బందులకు గురిచేస్తే బాధితులు స్టేషన్‌కు సమాచారం ఇస్తే.. అల్లరి మూకలను అరెస్టు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు లక్ష్మీనరసింహస్వామి భూముల కౌలు వేలం

చిన్నమండెం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవగుడిపల్లె గ్రామ పంచాయతీ మాండవ్యనది ఒడ్డున వెలసిన మండెం లక్ష్మీ నరసింహస్వామి భూములకు నేటి ఉదయం 10 గంటలకు కౌలు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఈవో కొండారెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల కాలపరిమితికి ఈ భూముల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. పాల్గొనే వారు రూ.వెయ్యి ధరావత్తు కింద చెల్లించాలని, వేలం దక్కించుకున్న వెంటనే మొత్తం చెల్లించాలన్నారు.

అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం..

● పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శిస్తున్న బీటెక్ రవి

వేంపల్లె, జూలై 8 (ఆంధ్రజ్యోతి): అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తాం, ధైర్యంగా ఉండాలని పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి బాలిక కుటుంబానికి ధైర్యం చెప్పారు. వేంపల్లె మండలం పక్కీరుపల్లెకు చెందిన సయ్యద్ సుమియ అదృశ్యమై రాత్రి అడవిలో ఆచూకీ లభించిన విషయం తెలిసింది.

కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలికను మంగళ వారం బీటెక్ రవి పరామర్శించారు. తప్పుచేసిన యువకులను కఠినంగా శిక్ష పడేలా చేస్తామని భరోసా ఇచ్చారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌పై అల్లరిమూకలు దాడి చేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి, కన్వీనర్ మునిరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ తదితరలు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

వీరపునాయునిపల్లె / వేముల, జూలై 8 (ఆంధ్రజ్యోతి): మినుము పంట సాగులో సస్యరక్షణచర్యలు చేపట్టాలని ఏవో శ్యామ్‌బాబు తెలిపారు. మండలంలోని గోనుమాకుల పల్లె గ్రామంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మినుముపంటను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ మినుము పంటలో రసం పీల్చే పురుగు ఉధృతిని అదుపులో ఉంచేందుకు చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే వేముల మండలంలోని శేషన్నగారిపల్లె, బెస్తవారిపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసు మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు బీమా ప్రీమియం చెల్లించాలని సూచించారు.

కేసీ ప్రధాన కాలువలో గోడ నిర్మాణం

● పెండింగ్ పనుల పూర్తికి చర్యలు



దువ్వూరు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం రిజర్వాయర్ నీటితో నిండడం.. దిగువనున్న ప్రాజెక్టులకు సాగు, తాగునీరు వదులుతుండడంతో అధికారుల్లో చలనం మొదలైంది. కేసీ ప్రధాన కాలువలో నెలకొన్న అరకొర పెండింగ్ పనులపై దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా దువ్వూరు మండలం ఇడమడక సమీపంలోని 244.200 కి.మీ. వద్ద పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇక్కడ వక్కిలేరు అక్విడెక్ వద్ద కేసీ ప్రధాన కాలువలో కిందటి సంవత్సరం రిటైనింగ్‌వాల్ దెబ్బతింది. గండిపడుతున్న నేపధ్యంలో అప్పట్లో ఇసుక బ్యాగులతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. అప్పట్లోనే నిధులు మంజూరైనా పనులు చేపట్టలేదు. ప్రస్తుతం కేసీ అధికారులు చొరవ తీసుకుని కాంట్రాక్టర్‌ను పనులు చేసేందుకు పురమాయించారు. పనులు చేయిస్తున్న ఇడమడక ఏఈ జమాల్‌వల్లి మాట్లాడుతూ రూ.9.5 లక్షల నిధులతో ఈ పని చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు రోజుల్లో పని పూర్తవుతుందన్నారు. తూముల్లో పాడైన షెట్టర్ల స్థానంలో కొత్తవాటిని ఏర్పరిచే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఏఈ వివరించారు.

← ఇడమడక వద్ద కేసీ కాలువలో జరుగుతున్న రిటైనింగ్‌వాల్ నిర్మాణం

దోబూచులాడుతున్న టమోటా

పుంజుకున్నా నిలకడగాలేని ధరలు ● స్థానికంగా పంట పండడంతో పతనమవుతున్న ధరలు
30కిలోలు రూ.1100 పలికిన టమోటా నేడు రూ. 750 లోపే... ● ఆవేదన చెందుతున్న రైతులు

కురబలకోట, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి సాగు చేసిన టమోటా పంటకు కనీసం గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతన్నలు వరుస నష్టాలను చవిచూస్తున్నారు. ఏటా పడమటి ప్రాంత మండలాల్లో రైతన్నలు టమోటా పంటను సాగు చేసి లాభాలను ఆర్జించవచ్చనే గంపెడాశతో ఎదురు చూస్తున్న రైతన్నలకు ఈ ఏడాది నిరాశే ఎదురైంది. నిన్న, మొన్నటి దాకా నిరాశాజనకంగా పలికిన టమోటా ధరలు కొద్ది రోజులుగా క్రమేనా ధరలు పుంజుకుంటున్నా నిలకడ లేకపోవడంతో రైతన్నలను కన్నీరు పెట్టిస్తోంది. దీంతో తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితులు ఎదురవడంతో పంటపై చేసిన అప్పు, వడ్డీ ఎలా తీర్చాలో తెలియక లోలోపల కుమిలిపోతున్నారు. టమోటాతో లాభాలను ఆర్జించవచ్చనే గంపెడాశతో సాగు చేసిన రైతన్నలకు ధరలు దోబూచులాడడంతో వారి ఆశలను అడియాసలు చేసింది. వివరాల్లోకెళితే....

పడమటి ప్రాంతమండలాల్లో రైతన్నలు వ్యవసాయంపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. ప్రధానంగా పడమటి మండలాల్లో ఎక్కువ మంది రైతన్నలు టమోటా పంటను సాగు చేస్తారు. అయితే నిన్న, మొన్నటి వరకు ధర పలికిన టమోటా ఒక్కసారిగా ఎవరూ ఊహించని విధంగా భారీగా ధరలు పతనమవడంతో రైతన్నలను కన్నీరు పెట్టిస్తోంది. ఈ ఏడాది ప్రధానంగా రైతన్నలు టమోటా, వేరుశనగ, ఉల్లి తదితర పంటలను సాగు చేశారు. టమోటాతో లాభాలను ఆర్జించవచ్చనే గంపెడాశతో సాగు చేసిన రైతన్నలకు ధరల దోబూచులాడడంతో వారి ఆశలను అడియాసలు చేసింది. ఈ ఏడాది ప్రస్తుతం సీజన్ ప్రారంభంలో టమోటా ధరలు పతనమవడంతో దిక్కుతోచని అయోమయ స్థితిలో రైతన్నలు పడ్డారు. కాగా ఏటా టమోటా పంటను జనవరి ఆఖరు నుంచి జూలై ఆఖరు వరకు సాగు చేస్తున్నారు. ఈ పంట చేతికి అంద డానికి మూడు నెలలు పడుతుంది. కాగా ఎకరా దున్నకం, విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, కూలీలు, కలుపు తీయడం తది తర వాటికి సంబంధించి రూ.1.80లక్షల నుంచి రూ.2.20 లక్షల వరకు ఖర్చు వస్తుంది. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధంగా ఉంచు తారు. ఇదివరకు పంట దిగుబడి తక్కువగా ఉండడం, పడమటి ప్రాంత మండలాల్లో మాత్రమే పండించడంతో విపరీతమైన డిమాండ్ ఉండేది. దీంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు ఇక్కడ వచ్చి కొనుగోలు చేసేవారు.


అంగళ్లు టమోటా మార్కెట్‌కు వచ్చిన టమోటాలు

30కిలోల టమోటా బాక్సు ప్రారంభంలో కేవలం రూ. 30 నుంచి రూ. 90 వరకు పలికింది. నెల రోజులుగా క్రమేనా పుంజుకోవడంతో ఇటీవల బాక్సు ధర రూ.500 నుంచి రూ.1100వరకు అమ్మబలికింది. దీంతో రైతులు ఆనందించే లోగానే ధరలు ధబేలుమని కిందికి జారాయి. ఇక్కడ టమోటాలను కొనుగోలు చేసిన వ్యాపారులు ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిస్సా, చత్తీస్‌ఘడ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల్లో అక్కడి రైతులు టమోటా పండించడం, పంట దిగుబడి పెరగడంతో ధరలు తగ్గాయి. దీంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వారి సొంత ప్రాంతాలకు వెళ్లిపోయారు. దీంతో బయటి ప్రాంత వ్యాపారులు లేకపోవడంతో ప్రస్తుతం 30కిలోల టమోటా బాక్సు ధర రూ.250 నుంచి రూ.750 మధ్య అమ్మబలుకుతుంది. ధరల పతనానికి ఇతర ప్రాంతాల్లో పంట దిగుబడి అధికంగా రావడంతో, ఎగుమతులు లేకపోవ డం తదితర కారణాలతో ధరలు పతనమయ్యాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతన్నలు నష్టాలను చవి చూడాల్సి వస్తోంది. దీంతో రైతులు నష్టాలనుంచి ఏ మాత్రం గట్టెక్కుతారో వేచి చూడాల్సి ఉంది. ప్రభుత్వం చర్యలు తీసుకుని టమోటా రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

ములకలచెరువు మార్కెట్‌లో 'అన్న క్యాంటీన్'

● భవన నిర్మాణానికి రూ.61లక్షలు మంజూరు


యార్డులో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ములకలచెరువు, జూలై 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక మార్కెట్ యార్డులో అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు భవన నిర్మాణానికి రూ.61 లక్షలు మంజూరు చేసింది. ఆసియాలోనే అతి పెద్ద టమోటా మార్కెట్‌గా పేరొందిన ములకలచెరువులో రైతులకు సౌకర్యంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని తంబళపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ను కోరి వినతి పత్రాలు అందజేశారు. మార్కెట్‌లో రోజూ వందలాది రైతులు అమ్మకానికి టమోటాలు తీసుకొస్తారని, ఇక్కడ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. దీంతో సీఎం అన్న క్యాంటీన్ మంజూరు చేశారు. బుధవారం మార్కెట్ యార్డులో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి భూమి పూజ చేయనున్నారు. భవన నిర్మాణానికి మంగళవారం మార్కెట్ యార్డులో ఎంపీడీఓ హరినారాయణ, మార్కెట్ కమిటీ కార్యదర్శి నవీన్‌కుమార్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ మోహన్ ప్రతాప్, ఏఈ ప్రకాష్, సూపర్‌వైజర్ బాలాజీ, పంచాయతీ కార్యదర్శి రామనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి సమస్యల పరిష్కారానికి కృషి


రోగులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

వాల్మీకిపురం, జూలై 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఎంపీడీఓ మనోహర్‌రాజు అన్నారు. కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వాస్పత్రిని ఎంపీడీఓ తనిఖీ చేశారు. రోగులకు వసతి సౌకర్యాలు, సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వార్డుల్లో ఉన్న రోగులతో మాట్లాడి వైద్యం, సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో రోడ్డు, తాగునీరు, డ్రైనేజీ నిర్మాణంపై స్పందిస్తూ ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.3లక్షలు నిధులతో తక్షణమే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మరమ్మతులకు గురైన తాగునీటి బోరును త్వరగా ఉపయోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు మెరుగైన వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఆస్పత్రి సూపరింటెండెంట్ రవికుమార్, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేలు రకం పశుగ్రాసంతో అధిక పాల దిగుబడులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న వెటర్నరీ ఏడీ విశ్వేశ్వర్‌రెడ్డి

వాల్మీకిపురం, జూలై 8(ఆంధ్రజ్యోతి): పాడి ఆవుల పోషణకు మేలు రకం పశుగ్రాసం ద్వారా అధిక పాల దిగుబడులు పొందవచ్చని వెటర్నరి ఏడీ విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా స్థానిక పశువైద్యశాలలో బహువాచక గడ్డి జాతి ప్రయోజనాల పట్ల, మేలు రకం గడ్డి విత్తనాలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. పీఈ-1, పీఈ-2 సూపర్ న్యాపియర్, కాయజాతికి చెందిన అలసంద, పిల్లిపెసర వంటి గడ్డి రకాలతో 25శాతం పాల దిగుబడులు అధికంగా పొందవచ్చన్నారు. పాడి ఆవుల పోషణ, సంక్షరణ పట్ల కూడా రైతులకు సూచనలు, సలహాలు తెలియజేశారు. మండలంలోని నగిరిమడుగు గ్రామంలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సౌజన్య, వెటర్నరీ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి

పీలేరు రూరల్, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడమే లక్ష్యంగా బీఎల్‌ఓలు పనితీరు మెరుగు పర్చుకోవాలని పీలేరు తహసీల్దార్ శివకుమార్ సూచించారు. మంగళవారం సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎల్‌ఓల శిక్షణలో ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలు క్షేత్ర స్థాయిలో తమ విధులు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, వివాహమై ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, మృతుల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం కోసం తీసుకోవాల్సిన మెళకువలు తెలియజేశారు. అన్ని రాజకీయ పార్టీలతో బూత్ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు.

ఉపాధి పథకంలో ఉద్యాన పంటలకు హామీ


మామిడి మొక్కలు నాటుతున్న అధికారులు

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): రైతులు ఉద్యాన పంటలు వేయడానికి ఉపాధి ద్వారా చేయూతనిస్తున్నట్లు ఎంపీడీఓ భానుమూర్తి రావు తెలిపారు. మండలంలో ఈ పథకం కింద వంద ఎకరాల్లో ఉద్యాన తోటలు చేపట్టడానికి మంజూరైనట్లు ఆయన వివరించారు. సుస్థిర ఆర్థికాభివృద్ధికి రైతు పొలంలో పండ్ల తోటల పెంపకానికి మర్రికుంటపల్లెలో శ్రీకారం చుట్టారు. పొలాల్లో మామిడి, కొబ్బరి చెట్లను నాటే కార్యక్రమాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. పండ్లతోటల పెంపకంలో భాగంగా నాటిన చెట్ల నిర్వహణకు అన్ని స్థాయిల్లోనూ ఆర్థికంగా ఉపాధి ద్వారా చేయూతనందిస్తామని తెలిపారు. ఏపీడీ శ్రీనివాసులు, సర్పంచు రెడ్డిరాము, ఏపీఓ మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

పండ్లతోటల పెంపకంతో మంచి ఆదాయం


తరిగొండలో నేరేడు మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు

గుర్రంకొండ, జూలై 8(ఆంధ్రజ్యోతి): పొలాల్లో పండ్ల తోటలు పెంచడంతో మంచి ఆదాయం పొందవచ్చని ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డి రైతులకు సూచించారు. తరిగొండలో మంగళవారం ఉపాధి పథకంలో రైతుల పొలాల్లో మొక్కల నాటిన ఆయన మాట్లాడుతూ రైతులు బీడు భూముల్లో పండ్ల తోటలను పెంచడం ద్వారా తక్కువ సమయంలో దిగుబడులను సాధించవచ్చన్నారు. ప్రతి రైతు పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతుల పొలంలో నేరేడు మొక్కలను నాటారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన సాగు లాభదాయకం

కలకడ, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఉద్యాన సాగు రైతులకు లాభదాయకమని సచివాలయాల జిల్లా అధికారి లక్ష్మీపతి అన్నారు. రాతిగుంటపల్లె పంచాయతీలో ఉపాధి లబ్ధిదారుడు రెడ్డెప్ప పొలంలో మొక్కలు నాటారు. అనంతరం జిల్లా అధికారి మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలను సాగు చేయడంతో భవిష్యత్ ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. ఎంపీడీఓ భానుప్రసాద్, ఏపీఓ సుజాత, సర్పంచ్ అలివేలు, నేతలు పొత్తూరి ప్రభాకర్‌నాయుడు, వసంత నాయుడు, బీవీనాయుడు, సిబ్బంది నాగవేణి, నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లోనే ప్రసవాలు జరగాలి

● ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే సాధారణ ప్రసవాలు నిర్వహించాలని జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ స్పష్టం చేశారు. మంగళవారం మేడికుర్తి పీహెచ్‌సీలో మంగళవారం జరిగిన ఆశా దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ మరీ క్లిష్టమైన కానుపుగా అనుమానమున్నప్పుడు సమీపంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెఫర్ చేయాలని సూచించారు. పీహెచ్‌సీల్లో ప్రతి నెలా జరగబోయే ప్రసవాల ప్రణాళికలు రూపొందించుకోవాలని చెప్పారు. రెండు, మూడు కాన్పులను వీలైనంత వరకూ తప్పనిసరిగా పీహెచ్‌సీలోనే నిర్వహించాలన్నారు. రక్తహీనత, కుటుంబ నియంత్రణ, ఈ-ఆశ యాప్‌లపై ఆయన సమీక్షించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ కావ్యగంధ, సూపర్‌వైజర్‌లు, సీహెచ్‌ఓలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం


మోడల్ కాలనీలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పీఎస్ నేతలు

పీలేరు, జూలై 8(ఆంధ్రజ్యోతి): ఎంఆర్‌పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం ఎంఆర్‌పీఎస్ శ్రేణులు నిర్వహించారు. స్థానిక మోడల్ కాలనీలో ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండికోట వెంకటేష్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో కేవలం మాదిగల హక్కుల కోసమే కాక అనేక సామాజిక ఉద్యమాలకు అండగా నిలిచారన్నారు. టీడీపీ నేతలు దేవిరెడ్డి వెంకటరమణారెడ్డి, రహంతుల్లా, బీసీ నేతలు మణి, ఎంఆర్‌పీఎస్ నేతలు ఈపూరి వెంకటరమణ, గండికోట హుస్సేనయ్య, వెంకటరమణ, రెడ్డికుమార్, నడిపన్న, తరుణ్, ముత్తయి, కిరణ్, రెడ్డప్ప, పవన్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలి

శాంతి భద్రతలపై డీఎస్పీ మహేంద్ర


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మహేంద్ర

కురబలకోట, జూలై 8(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో చిన్న చిన్న వివాదాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లి సామరస్యంగా పరిష్కరించుకోవాలని డీఎస్పీ మహేంద్ర పేర్కొన్నారు. మంగళవారం తెట్టులో ప్రజలతో శాంతిభద్రతలపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు వినియోగానికి పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళలను వేధింపులకు గురి చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలకు పాల్పడితే 100,112కు కాల్ చేయాలన్నారు. పోలీసులకు సహకరించి శాంతిభద్రతలను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ దిలీప్‌కుమార్, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజుల వసూళ్లపై చర్యలు తీసుకోవాలి

మదనపల్లె టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎస్టీయూ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రైవేటు ఫార్మసి కళాశాల విద్యార్థినికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసి, నర్సింగ్ కళాశాలల విద్యార్థులకు ఏడాది నుంచి ఫీజు రీఎంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో కళాశాలల యజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. వీటిపై ప్రభుత్వం తక్షణం ఆలోచించి చర్యలు తీసుకోవాలని కోరారు.

జూనియర్ కాలేజీలో రేపు మెగా పేరెంట్స్ డే

కలికిరి, జూలై 8 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు-అధ్యాపకుల మెగా పేరెంట్స్ డే గురువారం కళాశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.వి.విజకుమార్ తెలిపారు. విద్యా విధానంలో నూతన సంస్కరణలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా కళాశాల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించే కృషిలో భాగంగా ఈ మెగా సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సమావేశం విజయవంతం చేయండి

నిమ్మనపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): మండలంలో ఈ నెల 10న జరగనున్న మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవతం చేయాలని ఎంఈఓ-1,2లు పద్మావతి, నారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీఓ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక జడ్పీహైస్కూల్ 10వతేదీన ఉదయం విద్యార్థులు తల్లిదండ్రులకు మెగా పేరెంట్స్ సమావేశం నిర్వహణకు మండల అధికారులు, సర్పంచులు సహకరించాలని కోరారు. సమావేశానికి అధికారులు తప్పక హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ తపస్విని, ఏపీఎం మురళి, ఏపీఓ రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మిధున్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

2500 మొక్కలు నాటడమే లక్ష్యం

ములకలచెరువు, జూలై 8(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో 2500 మొక్కలు నాటడమే లక్ష్యమని ఎంపీడీఓ హరినారాయణ అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులతో మాట్లాడుతూ పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌లో భాగంగా 2500 మొక్కలు నాటుతున్నామన్నారు. ప్రతి ఒక్క పాఠశాలలోనూ మొక్కలు నాటుతున్నారన్నారు. కార్యక్రమాన్ని పండగ వాతావరణంలో నిర్వహించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ప్రదీప్, ఎస్ఐ నరసింహుడు, ఎంఈఓ వెంకటరమణ, ఏపీఓ నారాయణస్వామి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

నిమ్మనపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి సురక్ష, జీవనజ్యోతి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సప్తగిరి గ్రామీణ బ్యాంకు అధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. అగ్రహారం, నిమ్మనపల్లి గ్రామాల్లో సురక్ష, జీవనజ్యోతి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు పైబడిన వారు సంబంధిత బ్యాంకులో ఏడాదికి రూ.435 ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తే బ్యాంకు వారు ఇన్సూరెన్స్ వర్తింప జేసి ప్రమాదం జరిగినప్పుడు నామినికి రూ.2లక్షలను బ్యాంకు అధికారులు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో విశ్వేశ్వర్‌రెడ్డి, సంఘమిత్ర విజయమ్మ, భవిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కూడా ప్రాధాన్యం

మదనపల్లె టౌన్, జూలై 8(ఆంధ్రజ్యోతి): టీడీపీ సంస్థాగత కమిటీల్లో మహిళలకు కూడా ప్రాధాన్యత కల్పిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వల్లిగట్ల వెంకటరమణ, గుర్రం మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సుభాష్‌రోడ్డులో 9వ వార్డుకు సంబంధించి సంస్థాగత ఎన్నికల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తల మనోభీష్టం మేరకే కమిటీ సభ్యులను ఎంపిక చేస్తామన్నారు. రాటకొండ మధుబాబు, టీడీపీ నాయకురాళ్లు రాటకొండ భారతి, విజయమ్మ, ఉష, నాగమణి పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ఓవర్‌హెడ్ ట్యాంక్



దెబ్బతిన్న ట్యాంక్ పిల్లరు - పెచ్చులూడిపోయిన ట్యాంక్ పైభాగం

పీలేరు రూరల్, జూలై 8(ఆంధ్రజ్యోతి): ప్రజల దాహార్తి తీర్చడంలో ఐదన్నర దశాబ్దాలుగా కీలక పాత్ర పోషించిన ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. అధికారుల నిర్లక్ష్యంతో మరమ్మతులకు నోచుకోక పోవడంతో పిల్లర్లతో సహా ట్యాంక్ పగుళ్లు, లీకేజీలతో ప్రమాదకంగా మారింది. పీలేరు పంచాయతీ కార్యాలయ ఆవరణలో లక్ష లీటర్ల కెపాసిటీతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నవంబర్-25, 1970లో అప్పటి చిత్తూరు కలెక్టర్ బీ.వీ. రామారావు ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకూ ఈ ట్యాంక్‌తో వందలాది కుటుంబాలకు ట్యాపుల ద్వారా తాగునీరు అందిస్తున్నారు. ట్యాంక్ నిర్మాణం పూర్తై సుమారు 55 ఏళ్లు కావస్తుండడంతో పలు చోట్ల సిమెంట్ లేచి పగుళ్లు ఏర్పడ్డాయి. ట్యాంక్‌లో వాటర్ లీకేజీ చోటు చేసుకుంది. పలు చోట్ల పిల్లర్లు దెబ్బతిన్నాయి. దాదాపుగా ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. నిత్యం అధికారులు పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి వెళుతుంటారే కానీ ఎవరూ ట్యాంక్ దుస్థితిపై దృష్టి సారించక పోవడం శోచనీయం. పంచాయతీ వాటర్ వర్కర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి ప్రమాదం జరగక ముందే అధికారులు మరమ్మత్తులు చేపట్టాల్సిన అవసరం ఉంది.

పథకాలు అర్హులందరికీ చేరాలి : ఎమ్మెల్యే


పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

నిమ్మనపల్లి, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో భాగంగా సుపరిపాలన తొలిఅడుగులో ఆయన ఇంటింటికీ వెళ్లి పథకాలపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజలకు ఇచ్చిన హమీలను సగానికి పైగా నెరవేర్చామన్నారు. మండలంలో ఇప్పటికే అన్ని గ్రామాల్లోనూ సీసీ రోడ్లు, తాగునీటి బోర్లు వేసినట్లు తెలిపారు. నిమ్మనపల్లి-కందూరు రోడ్డుకు ప్యాచ్ వర్కు చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి ద్వారా దాదాపు 150 ఎకరాల్లో ఉద్యాన పంటలు, మరిన్ని సీసీ రోడ్లకు అనుమతులు వచ్చాయని తెలిపారు. మండల అధ్యక్షుడు వెంకటరమణ, క్లస్టర్ ఇన్‌చార్జి మునిర త్నం, నేతలు సుజాత, సుధాకర్‌రావు, శంకర, ఆర్జే వెంకటేష్, రాజన్న, రఫి, రెడ్డెప్ప, విజయ్, గోపి, సూర్యప్రకాష్ , కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ...

వాల్మీకిపురం, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర కురబ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లిగట్ల వెంకటరమణ అన్నారు. స్థానిక ఐఎవై కాలనీ, పింగాణి ఫ్యాక్టరీ, ఇరానికాలనీ తదితర ప్రాంతాల్లో నేతలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై తెలియజేశారు. స్థానిక సమస్యలను ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్క రించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ కోసూరి చంద్రమౌళి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బొక్కసం రామకృష్ణ, నేతలు పీవీ నారాయణ, మురళి, కోసూరి రమేష్, డిష్ బ్రదర్స్, కేకేనాయుడు, ఆనంద, రాజగోపాల్, సైదు, శ్రీనివాసులు, టైలర్ కిట్టు, పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు ధ్యేయం


మెక్కలు నాటుతున్న జయచంద్రారెడ్డి తదితరులు

కురబలకోట/తంబళ్లపల్లె, జూలై 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తెట్టు, మండ్యం వారిపల్లె, శ్రీరాముల వారిపల్లెల్లో సుపరిపాలనలో తొలిఅడుగు పర్యటన సాగింది. అనంతరం తెట్టులో నిర్వహించిన మెగా ప్లాంటేషన్‌లో ఆయన మెక్కలు నాటారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ గంగయ్య, ఏపీఓ సుబ్రమణ్యం, నియోజకవర్గ కో ఆర్డినేటర్ మల్లికార్జున నాయుడు, ప్రసాద్‌రావు, రమణ, సురేంద్ర, అయూబ్ బాషా, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో టీడీపీ సీనియర్ నేత, ఎర్రసానిపల్లె గ్రామాధ్యక్షుడు రామ్మూర్తి నాయుడు అన్నారు. టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఎర్రసాని పల్లెలో కరపత్రాలు పంచుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రామచంద్రారెడ్డి, విశ్వనాథరెడ్డి, క్రిష్ణమూర్తి, సుధాకర, వీరభద్ర, నరసింహులు, వెంకట్రమణ, రెడ్డప్ప, మల్లి తదితరులు పాల్గొన్నారు.